# త్రివర్ణ కాంతుల్లో రామప్ప..



16 లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 13 ఆగష్టు , 2025 16 పేజీలు


## జలదిగ్బంధంలో వరంగల్



# కుండపోత

- వర్షానికి స్తంభించిన జనజీవనం
- జలమయమైన రహదారులు
- ఇళ్లల్లోకి చేరిన వరద నీరు..
- ప్రజల ఇబ్బందులు
- ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు

2 లో..

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించి పోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండ పోత వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నగరంలోని చెరువులు, కుంటలు పొంగి పొర్లడంతో వరద నీరు ఇళ్లను ముంచెత్తింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి.

## ఆదివాసి ఆణిముత్యానికి

# ఆదరణ కరువు

డబ్బు, అధికారం పలుకుబడి ఉంటేనే ఏ క్రీడాలోనైనా ప్రవేశించి, సాధించే పరిస్థితులే ఈ దేశం లో ఇంకా ఉన్నాయి.ప్రతిభకు వైకల్యం అడ్డు రాదు కానీ ఎక్కడైనా ఎప్పుడైనా పేదరికం మాత్రం అడ్డు పడుతూనే ఉన్నదనేది నగ్నసత్యం.ఇదే నిజం అని ఏజెన్సీ అడవి బిడ్డ మొడెం వంశీ విషయంలో రుజువ వుతోంది. అంతర్జాతీయ స్థాయిలో పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన మట్టిలో మాణిక్యం మన్యం బిడ్డ మొడెం వంశీకి ప్రభుత్వ ఆదరణ కరువైంది. మారుమూల ఏజెన్సీలో పుట్టి కటిక పేదరికాన్ని సైతం లెక్క చేయకుండా వెయిట్ లిఫ్టింగ్ పై మక్కువతో కఠినమైన సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించిన ఏజెన్సీ బిడ్డ మొడెం వంశీకి ప్రభుత్వం నుండీ ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని ములుగు జిల్లా ప్రభా త వార్తతో మొడెం వంశీ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త :









- ఆదివాసి ఎమ్మెల్యేల ఆశీస్సులు నిల్
- మంత్రి , ఎమ్మెల్యే దారి చూపాలంటున్న వంశీ
- ఐటిడిఎ చెంతనే ఉన్న... చేయూత సున్నా
- వేలకోట్ల గిరిజన ఉపప్రణాళిక నిధులు ఎడబాయే
- ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు
- ప్రతిభకు అడ్డుగోడగా నిలిచిన పేదరికం
- ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న మొడెం వంశీ

2 లో..

'వార్త' కథనాలకు స్పందన...

# ఆలయ అవినీతి అధికారిపై విచారణ..!

## కాళేశ్వరంలో విచారణ చేపట్టిన డిప్యూటీ కమీషనర్, సహాయ కమీషనర్

కాళేశ్వరం, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న 'కీలక' ఉద్యోగి అవినీతి అక్రమాలపై ఇటీవల 'ప్రభాతవార్త' అనేక వరుస కథనాలను ప్రచురించింది.



2వ పేజీలో...

# కుండపోత

## జలదిగ్బంధంలో వరంగల్
## వర్షానికి స్తంభించిన జనజీవనం
## జలమయమైన రహదారులు
## ఇళ్లల్లోకి చేరిన వరద నీరు..
## ప్రజల ఇబ్బందులు
## ఎక్కడికక్కడ నిలిచిపోయిన వాహనాలు

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో :**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాన దంచికొట్టింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. నగరంలోని చెరువులు, కుంటలు పొంగిపొర్లడంతో వరద నీరు ఇళ్లను ముంచెత్తింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. రోడ్లపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి.పలు మండలాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అత్యధికంగా సంగెం మండలంలో 178.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. అలాగే ఖిలావరంగల్‌లో 155.0 మి.మీ., వరంగల్‌లో 148.8 మి.మీ., వర్ధన్నపేటలో 125.4 మి.మీ., ఖానాపూర్‌లో 108.8 మి.మీ. అతి భారీ వర్షం కురిసింది. అలాగే గీసుగొండలో 90.4 మి.మీ, దుగ్గొండిలో 84.2 మి.మీ, నల్లబెల్లిలో 66.4 మి.మీ, నర్సంపేటలో 86.4 మి.మీ, చెన్నారావుపేటలో 85.4 మి.మీ, రాయపర్తిలో 90.8 మి.మీ, పర్వతగిరిలో 88.6 మి.మీ, నెక్కొండలో 82.4 మి.మీ భారీ వర్షం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. జిల్లా మొత్తం సగటు వర్షపాతం 107.0 మి.మీగా నమోదైంది.ఖిలా వరంగల్ అగడ్త చెరువు ఉధృతి ఖిలావరంగల్ అగడ్త చెరువు ప్రమాదకర స్థాయిలో నిండిపోయింది. రిటర్నింగ్ వాల్ పైవరకు నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వరద ధాటికి చెరువు వెనకాల ఉన్న సుమారు 100 ఎకరాల పంటలు నీటమునిగాయి. ఈ పరిణామంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఖిలా వరంగల్ చెరువు పొంగిపొర్లుతుండడంతో ఆ నీరంతా శివనగర్, మైసయ్య నగర్‌లో లోతట్టు ప్రాంతాల నీట ముంచాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు.రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద నుంచి రాకపోకలు బంద్‌వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తెల్లవారుజామున ఎవరు లేకపోవడంతో ఒక కారు నీటిలో మునిగిపోయింది. అదృష్టవశాత్తూ, స్థానికులు వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో కారును బయటకు తీశారు. అధికారుల నుంచి సకాలంలో ఎలాంటి సహాయక చర్యలు అందలేదని స్థానికులు వాపోతున్నారు.ప్రధాన రహదారులపైనా వరద ప్రభావంవరంగల్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై అక్కడక్కడ నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో భారీ వాహనాలు మినహా బైకులు, ఆటోలు, కార్లు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వచ్చింది. కార్యాలయాలు, పాఠశాలలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే బొల్లికుంట చెరువు అలుగు పోస్తుండడంతో గుంటూరు పల్లి, బొల్లికుంట మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వందల ఎకరాల్లో పంట పొలాలు వరద నీటిలో మునిగిపోయి చెరువులను తలపింప చేశాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ రైల్వే స్టేషన్ కు భారీగా వరద పోటెత్తింది. ఒకటి, రెండవ ప్లాట్ ఫామ్ ల మధ్య పట్టాలు కనిపించనంత వరద నీరు చేరింది. రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



### ప్రజలందరు అప్రమత్తం వుండాలి : వరంగల్ సీపీ




రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించారు. కావున వరంగల్ కమిషనర్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి పోవాలని.. అలాగే శిదిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సైతం సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని పోలీస్ కమిషనర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ అత్యవసరం ఉంటేనే బయటకు రావాలి,వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనం పై ప్రయాణించే వారు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని.వాహనదారులు నిదానంగా డ్రైవింగ్ చేయాల్సి వుంటుందని,అలాగేభారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యముగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని,విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు.



# ఆలయ అవినీతి అధికారిపై విచారణ..!

## 'వార్త' కథనాలకు స్పందన...
## - కాళేశ్వరంలో విచారణ చేపట్టిన డిప్యూటీ కమీషనర్, సహాయ కమీషనర్

**కాళేశ్వరం, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న 'కీలక' ఉద్యోగి అవినీతి అక్రమాలపై ఇటీవల 'ప్రభాతవార్త' అనేక వరుస కథనాలను ప్రచురించింది. ఈ నేపథ్యంలో సదరు అధికారి తీరుపై దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు మంగళవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ కెఎన్ సంధ్యారాణి, సహాయ కమీషనర్ ఆర్.సునీతలు కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ ఎస్.మహేష్, ఆలయ మాజీ ఛైర్మన్ కృష్ణ మోహన్‌తో కలిసి విచారణ చేపట్టారు. ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని, ఆలయ అర్చకులను అవినీతి అక్రమాలపై కథనాలు వస్తున్న వార్తల పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా స్థానిక పాత్రికేయులతో సమావేశమై విచారణ సందర్భంగా వివరాలను తెలిపారు. తుది నివేదికను దేవాదయ ధర్మదాయ కమీషనర్‌కు సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే విచారణకు వచ్చిన అధికారులకు 'కీలక' ఉద్యోగి వ్యవహారం పట్ల తేటతెల్లం అయి ఉంటుందని, ఖచ్చితంగా అట్టి ఉద్యోగికి వేటు పడక తప్పదనే సమాచారం కాళేశ్వరం అంతా కోడై కూస్తోంది. ఏది ఏమైనా కానీ ఓ పవిత్రమైన ఆలయంలో 'కీలక' ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తూ ఇంతటి అవినీతిమయంగా ఫ్రాడ్ చేయడం ఏంటని పలువురు చర్చించుకోవడం కొసమెరుపు.




# ఆదివాసి ఆణిముత్యానికి ఆదరణ కరువు...

## ఆదివాసి ఎమ్మెల్యేల ఆశీస్సులు కరువు...
## మంత్రి సీతక్క,ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు దారి చూపాలంటున్న వంశీ...
## ఐటిడిఎ చెంతనే ఉన్న... చేయూత సున్నా...
## వేలకోట్ల గిరిజన ఉపప్రణాళిక నిధులు ఎడబాయే..
## అంతర్జాతీయ ఖ్యాతి పొందిన ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు..
## ప్రతిభకు అడ్డుగోడగా నిలిచిన పేదరికం...
## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న మొడెం వంశీ....
## ఆదివాసీ బిడ్డ కాబట్టే ప్రభుత్వ ఆదరణ కరువైందన్న ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహామూర్తి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త :** డబ్బు,అధికారం పలుకుబడి ఉంటేనే ఏ క్రీడలోనైనా ప్రవేశించి, సాధించే పరిస్థితులే ఈ దేశం లో ఇంకా ఉన్నాయి.ప్రతిభకు వైకల్యం అడ్డు రాదు కానీ ఎక్కడైనా ఎప్పుడైనా పేదరికం మాత్రం అడ్డు పడుతూనే ఉన్నదనేది నగ్నసత్యం.ఇదే నిజం అని ఏజెన్సీ అడవి బిడ్డ మొడెం.వంశీ విషయంలో రుజువవుతోంది.అంతర్జాతీయ స్థాయిలో పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్స్ సాధించిన మట్టిలో మాణిక్యం మన్యం బిడ్డ మొడెం వంశీ కి ప్రభుత్వ ఆదరణ కరువైంది. మారుమూల ఏజెన్సీలో పుట్టి కటిక పేదరికాన్ని సైతం లెక్క చేయకుండా వెయిట్ లిఫ్టింగ్ పై మక్కువతో కఠినమైన సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించిన ఏజెన్సీ బిడ్డ మొడెం వంశీకి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని ములుగు జిల్లా ప్రభాత వార్తతో మొడెం వంశీ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

**ప్రాథమిక స్థాయిలో విద్యాభ్యాసం ముగిసింది..** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇప్పగూడెం గ్రామంలో ఒక నిరుపేద ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. పేదరికం కారణంగా ప్రాథమిక విద్య తోనే తన చదువు ఆపవలసి వచ్చింది. తల్లితండ్రులు ఇద్దరు విడిపోవడంతో తన తాత వద్ద తల దాచుకునే పరిస్థితి బాల్యంలో ఏర్పడింది. చిన్నతనం అంతా తన తన తాత వద్దనే గడిచింది..

**ఇటుక బట్టీలలో బాలకార్మికుడిగా..** తన తండ్రి చర్లలోని ఇటుక బట్టీల వద్ద పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించే వాడు. తాత వయసు పై బడడంతో వంశీని పోషించే పరిస్థితి లేకుండా పోయింది.దిక్కు తోచని స్థితిలో కాలే కడుపుతో తన తండ్రి వద్దకు వెళ్లి తినితినక పదకొండేళ్ల వయసులో ఇటుక బట్టీలలో బాలకార్మికుడిగా మారాడు. ఇటుక బట్టీలలో బాల కార్మికుడిగా పని చేస్తున్న క్రమంలో వచ్చే చాలీచాలని కూలి పైసలతో కుటుంబ గడవక, తన తండ్రితో సారపాకలోని ఓ నర్సరీలో దినసరి కూలీగా చేరాడు. తండ్రితో పాటు వంశీ కూడా అక్కడే పనీ చేసే వాడు.వెయిట్ లిఫ్టింగ్ మక్కువకి మొదటి అడుగులు..పదమూడేళ్ల వయసులోనే వంశీ యాభై కేజీల ఎరువుల బస్తాలు అవలీలగా ఎత్తి మోసే వాడు.ఆశ్చర్య పోయిన నర్సరీ యజమాని వంశీ కోసం సిమెంట్ తో తయారు చేసిన వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు తెప్పించి పగలంతా పని అయ్యాక సాయంకాలం ప్రాక్టీస్ చేయించేవాడు.. దీనితో వంశీ మరింత ఉత్సాహంగా ఈ క్రీడ పైన మక్కువ పెంచుకున్నాడు.డివిజన్,జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీ పడి ప్రథమ స్థాయిలో నిలిచాడు.2020 లో సౌత్ ఇండియా టోర్నీలో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో ప్రథమ స్థాయిలో నిలిచారు.2021 లో సబ్ జూనియర్ కేటగిరిలో జరిగిన పోటీలో ప్రథమ స్థాయిలో115 కేజీల విభాగంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు.2022 కేరళ జరిగిన జాతీయ స్థాయి పవర్ వెయిట్ లిఫ్టింగ్ లో 505 కేజీలు ఎత్తి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు.66 కేటగిరిలో 2025 లో మాల్టా దేశంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగం లో 662.5 కేజీల బరువు లేపి గోల్డ్ మెడల్ సాధించాడు.కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో అక్టోబర్ లో జరిగింది.ఇక్కడ జరిగిన జూనియర్ విభాగం లో 677.5 kg ల బరువు అవలీలగా ఎత్తి ప్రథమ స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు.తరవాత ఆసియన్ ఛాంపియన్ షిప్ డేహ్రాడూన్ 2025 మే నెలలో జరిగిన జరిగిన 695 కేజీ విభాగం లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ముఖ్యమంత్రి ని కలిసిన ప్రయోజనం లేదు..అంతర్జాతీయ స్థాయిలో ఆడి దేశానికీ, తెలంగాణ రాష్ట్రానికి పేరు తెచ్చాడు. మాల్టా దేశంలో జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు వెళ్లినట్లు వంశీ చెప్పినాడు. కానీ ఎటువంటి ఆర్థిక సహాయం అందివ్వలేదని వాపోయాడు. అన్ని విషయాల్లో ముందుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివాసీ బిడ్డను ఆర్థికంగా ఆదుకుంటే ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికీ,రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తా అని వంశీ అంటున్నాడు..

**కోస్టరిక దేశంలో ఆడనున్న వంశీ...** ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సన్ జోష్ కోస్టరికలో ఆగష్టు 22 నుండి సెప్టెంబర్ 05 వరకు సాన్ జోష్ కోస్టరిక దేశంలో జరుగునున్న అంతర్జాతీయ పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో ఇండియా నుండి ఆడడానికి పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా వంశీని ఎంపిక చేసింది. ఈ పోటీలో వంశీ ఇండియా నుండి ఆడనున్నారు. అందుకు వంశీకి ఎంట్రీ ఫీ వంటి వివిధ అవసరాల కోసం నాలుగు లక్షల యాభై వేల రూపాయిలు అవసరం ఉన్నది.దీనికి కోసం నెలరోజులుగా గిరిజన ప్రజా ప్రతినిధుల చుట్టూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని వంశీ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సమయం దగ్గర పడుతుండడంతో టోర్నీకి వెళ్లడానికి డబ్బులు సర్దుబాటు కాలేదని ఆందోళన చెందుతున్నాడు. జిల్లా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే తెల్లం.వెంకటరావు స్పందించి డబ్బులు సర్దుబాటు చేస్తే జిల్లాకు,రాష్ట్రానికి,దేశానికీ పేరు తెస్తాను అని వంశీ అంటున్నాడు.జిల్లా కలెక్టర్ ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కూడా స్పందించి నాలుగు లక్షల రూపాయిలు ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆదివాసీ సంఘాలు కూడా కోరుతున్నాయి.

## గాంధీ సాహిత్యం పుస్తకాల పంపిణీ

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:*

గాంధీ సాహిత్య పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రోజు లక్ష్మణాచార్యులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ వ్యక్తిత్వ విలువలు తగ్గిపోతున్న నేటి సమాజంలో మహాత్ముడు ప్రవచించి ఆచరించిన సిద్ధాంతాలను, ప్రబోధాలను సమాజంలో విస్తరింపజేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువత, విద్యార్థులను కేంద్రీకృతం చేసుకోని వారికి ఉచితంగా గాంధీ సాహిత్యం పంపిణీ చేసి కొంతమేరైనా గాంధీ ఆలోచన విధానంతో నడిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. గాంధీయం, గాంధీ సూక్తులు, అసమాన్యులు, గాంధీయ నిర్మాణ కార్యక్రమాలు, నాది కాని నా ఆస్తి, చరక-సాధకుడు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, దుర్గాబాయి, సరోజినిదేవి, కస్తూరిబా, నాగేశ్వరరావు తదితరుల సాహిత్యాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ పుస్తకాలను ఆయా పాఠశాలల గ్రంథాలయాల్లో పెట్టి విద్యార్థిని విద్యార్థులకు అందివ్వాలని వారు కోరారు. ఆసక్తి కలిగిన పాఠకులు సెల్ నెంబర్లు 9440776821, 9959428745 నెంబర్లను సప్రందించాలని కోరారు.

## - మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

*పరకాల ఆగస్ట్ 12 (ప్రభాత వార్త)*



ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎంపీ లు ప్రియాంక గాంధీ ఇండియా కూటమి ఎంపీలను ప్రధాని మోడీ సర్కారు ఢిల్లీలో అరెస్ట్ అక్రమమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీ పై వినతి పత్రం ఇస్తామని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అక్రమమని,అప్రజాస్వామ్యమని ఆయన అన్నారు.ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధ బాధ్యతను వదిలి, కేంద్ర ఒత్తిడికి తలొగ్గి నిశ్శబ్దంగా వ్యవహరించడం అనుమానాస్పదమని అన్నారు. ఎన్నికల సంఘం వెంటనే వివరణ ఇవ్వాలని, పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజల ఓటు హక్కు రక్షణలో నిష్పక్షపాతంగా ఉండాలని డిమాండ్ చేశారు.ఓట్ల దొంగతనానికి నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు.‚

## సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ

*శాయంపేట, ఆగస్ట్ 12,(ప్రభాతవార్త*



)ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విధుల్లో నిరక్ష్యల్లి వహించద్దని హనుమకొండ డి ఎం హెచ్ వో అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని ప్రగతి సింగారం సబ్ సెంటర్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విధి నిర్వహణలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలకువ్యాధి నిరోధక టీకాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. అనంతరం టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి కృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

*హసన్ పర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త*

.హసన్ పర్తి మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసు సిబ్బంది సోమవారం రాత్రి పొద్దుపోయాక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ చేరాలు తెలిపాడు. పేకాట ఆడుతున్న కుక్కల రమేష్, గౌరిశెట్టి శ్రీనివాస్, కేదాసి రాకేష్, చంద్రకర్ రెడ్డి, పిట్టల అరవింద్, శీలం మహేందర్, పోలు ప్రవీణ్ కుమార్ ల నుండి 25వేల రూపాయలను, సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు పై పోలీస్ లకు పిర్యాదు

*ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హన్మకొండ జిల్లా లోని వరంగల్ ప్రెస్ క్లబ్ లోని అంబేద్కర్ విగ్రహం తొలగించడం పై టీయూడబ్ల్యూ జె 143 యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం బాద్యులపై చర్యలు తీసుకోవాలని సుబేదారి పోలీస్ లకు పిర్యాదు చేశారు. ఈ విషయంలోప్రెస్ క్లబ్ ప్రహరీ గోడ తొలగించి అక్కడే వున్న అంబేద్కర్ విగ్రహం తీసి అదే స్థానం లో కొత్త విగ్రహం పెట్టనున్నట్లు ప్రెస్ క్లబ్ బాద్యులు అంటున్నారు.

## సామాజిక సమీకరణాలపై మహిళలకు అవగాహన సదస్సు



*తరిగొప్పుల, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

మహిళలందరూ ఆర్థికంగా పురోగతి చెందాలని ఎంపిడిఓ దేవేందర్‌రెడ్డి, మండల జీవనజ్యోతి సమైక్య అధికారులు అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 సోషల్ మొబిలైజేషన్‌పై పిఓ పాలకవర్గం, వివోఏలకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ, మండల సమైక్య అధికారులు మాట్లాడుతూ 18సంవత్సరాల నుంచి 60సంవత్సరాల వయసు గల మహిళా పొదుపు సంఘాల్లో లేనివారిని గుర్తించి వారిని సంఘంలో చేరేలాగా అవకాశాన్ని కల్పించాలని, వికలాంగులు ఎవరైతే సంఘంలో లేకుంటే వారిని సంఘంలో చేరే లాగా ప్రోత్సహించాలని, 60సంవత్సరాల పైబడిన వారిని గుర్తించి వృద్ధులకు సంఘాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నరేందర్, మాధవి, రమాదేవి, రమ్య, సీసీలు రాములు, సిద్ధులు, యాదగిరి, అరుణ్ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసిక్తచూపాలి



*రఘునాథపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్‌లో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని, నిర్వహణ తీరును పరిశీలించేందుకు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మంగళవారం మండల అధికారులతో కలిసి సందర్శించారు. స్టోర్‌రూమ్‌ను సందర్శించి నిల్వచేసిన కోడి గ్రుడ్లను, కందిపప్పు వంటి సామగ్రితో పాటు, కూరగాయలను పరిశీలించారు. వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతిరోజు ఎన్నింటికి నిద్ర నుండి లేస్తున్నారు. స్పోర్ట్స్ పీరియడ్ ఎప్పుడు అని ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రతిరోజు సాయంత్రం 4.30 గంటల నుండి 6.30గంటల వరకు ఖో..ఖో.., కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పాల్గొంటున్నామన్నారు. విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భోజన వసతిని అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ కమిటీ పర్యవేక్షిస్తున్నారా, బియ్యం బాగున్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, ప్రశ్నలు వేయగా భోజనం బాగుంటున్నదని, స్వచ్ఛమైన త్రాగునీరు ఫిల్టర్ ద్వారా అందుతున్నదని చెప్పడంతో, చేతులు పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికిశోర్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్, కె.జి.బి.వి. స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాలసమయంలో జాగ్రత్తలు పాటించాలి

*చిల్పూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇండ్లు లేదా పగుళ్లు ఉన్న ఇళ్లలో ఉండకూడదని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటికి వెళ్లకూడదన్నారు. కరెంట్ స్థంబాలు, తెగిన వైర్లు దగ్గరికి వెళ్లకూడదు, ముట్టుకోకూడదని, వాగులు, వంతెనలు, నదులు దాటకూడదన్నారు. వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాల్లో నడవకూడదని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. తాగునీటిని మరిగించి మాత్రమే ఉపయోగించాలని, ప్రజలు రక్షిత ప్రదేశాల్లో ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయంలో వంద కూ, ఆరోగ్యరిత్యా 108 అంబులెన్సుకూ కాల్ చేయాలని పేర్కొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా స్వామివారి అష్టదళ పాద పద్మారాధాన పూజ



*చిల్పూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం చిల్పూర్ ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను బంగారు పద్మాలతో అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజ చేశారు. అదేవిధంగా వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేశ్, వేముల వెంకటేశ్వర్లు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం



*రఘునాథపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేయగా కాలువ ద్వారా ఇబ్రహీంపురం పెద్ద చెరువు మత్తడి పోస్తున్న సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో మత్తడి వద్ద పసుపు, కుంకుమ, పూలు పండ్లను సమర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మారుజోడు రాంబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లింగాలజగదీశ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వర్షాభావ పరిస్థితులవల్ల వర్షాలు పడక రైతులు ఇబ్బందుల దృష్ట్యా ఎమ్మెల్యేకు తెలియచేయగా వారు నీటి విడుదల చేసిన సందర్భంగా చెరువులు నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నామాల బుచ్చయ్య, గాదే మహేందర్ రెడ్డి, జనగామ మార్కెట్ డైరెక్టర్లు మొహమ్మద్ భాష్మియా, తోటకూర రమేష్, పరిషసిద్దేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోగుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు లక్ష్మయ్య, హయ్యత్ అలీ, షబ్బీర్ మియా, మహమ్మద్ గౌస్, మేడిపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు ప్రజలందరు అప్రమత్తం వుండాలి

*తరిగొప్పుల, ఆగష్టు 12 ప్రభాతవార్త :*

రానున్న 72 గంటల్లో భారీస్థాయిలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన సమాచారంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ గుగులోత్ శ్రీదేవి అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచనల ప్రకారం ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యంగా శిథిలావస్థలో వున్న భవనాలు, ఇండ్లల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసరం ఉంటేనే బయటకు రావాలని, వెదర్ అప్డేట్స్ ఫాలో అవుతూ పనులు షెడ్యూల్ చేసుకోవాలని, వర్షంలో వాహనంపై ప్రయాణించే వారు వాహనాల పనితీరు పరిశీలించుకోవాలని, వాహనదారులు నిదానంగా వాహనాలు నడపాలని, అలాగే భారీ వర్షాలున్నప్పుడు బయటకు రావొద్దని, ముఖ్యంగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్లకింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్థంబాల దగ్గర్లో నిలబడటం, తాకడం చేయద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఏర్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను అప్రమత్తం చేశారు.

# మా సొమ్ముతో మీ సోకులేంది..!?

-ఓట్లేమో మాయి..భవనాలకి, అభివృద్ధి పనులకి పేర్లు మీయా..?

-బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్

**కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త**


మండలం కాటారంలో ఓట్లేమో మాయి..మా సొమ్ముతో మీ సోకులేందని బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ప్రశ్నించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ..చిల్డ్రన్స్ పార్కుకు శ్రీపాదరావు పేరు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ మండల నాయకులు, మంథని నియోజక వర్గంలో అధిక శాతం ఓట్లు కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల నాయకుల పేర్లు పెట్టకుండా ప్రతి ఊరిలో ప్రతి వాడలో ఏ అభివృద్ధి పని చేసిన ఆ వాడకు గాని, ఆ పనికి గాని, ఒక్క శాతం కూడా లేని సామాజిక వర్గానికి చెందిన శ్రీపాదరావు పేరు పెట్టడం, ప్రతి ఆఫీసులలో ఆయన విగ్రహాలు పెట్టడం బహుజన నాయకులను అవమానపరచడమే అని, ఈ నియోజక వర్గం నుండి ఎమ్మెల్యేగా, ముఖ్య మంత్రిగా, చేసిన శ్రీపాదరావు గురువైనటువంటి స్వర్గీయ పీవీ నరసింహారావు తర్వాత ప్రధానమంత్రిగా కూడా చేసినారని, వారి పేరును



ఈ నియోజకవర్గంలో ఎక్కడ దేనికి పెట్టక పోవడం ఆయనను అవమానించడమే, స్థానికంగా ఎదిగినటువంటి, గతంలో పాలించినటువంటి నాయకుల పేర్లు కూడా ఎక్కడ పెట్టక పోవడం వారిని అవమానించడమే అని అన్నారు. అలాగే రోజుకు ఒక లారీ దొరికినా కూడా ఈ నియోజక వర్గంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని, అధికారులు నిద్రమత్తులో ఉంటున్నారని ప్రశ్నించారు. అక్రమ ఇసుక రవాణాలో దుద్దిళ్ల శ్రీధర్, దుదిల్ల శ్రీనుకు అధిక మొత్తంలో వాటాలు ముడుతున్నాయి కాబట్టే రోజు ఒకటి దొరికినా కూడా ఈ అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయకుంటే బిఆర్ఎస్ పక్షాన తీవ్రస్థాయిలో ధర్నాలు, రాస్తరోకాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గతంలో ఇసుక లారీలన్ని బిఆర్ఎస్ నాయకుల వేనని, ఇసుక నంతా అమ్ముకుంటున్నారని మేము అధికారంలోకి రావడంతోనే రెండు రోజుల్లోనే అక్రమ ఇసుక రవాణాని హైదరాబాద్‌కు తరలే ఇసుక లారీలను అన్నింటిని ఆపివేస్తామని, ఇచ్చిన మాటలు అటుకెక్కించి అక్రమ రవాణా కు బాధ్యుడిగా స్థానిక ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. స్థానిక వెజిటేబుల్ మార్కెట్‌కు తండ్రి పేరు పెట్టుకుని ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా తీయలేక అభివృద్ధిని అటకెక్కించారని, స్థానిక కూరగాయల మార్కెట్ లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు కిరాయిలు కట్టుకొని రోడ్ల వెంబడి కూరగాయలు విక్రయించుకుంటున్నారని అన్నారు. ఇది ఈప్రాంత వెనుక బాటుకు నిదర్శనమని దుయ్యబట్టారు. ఉద్యమ నాయకులు, బహుజన నాయకులు అధిక శాతం ఓట్లు కలిగిన మా జాతి నాయకుల పేర్లు పెట్టకుండా మాసొమ్ముతో కట్టే భవనాలు, నిర్మించే వాడలకు మీ పేర్లు పెట్టుకోవడం ఇకనుండి అయిన ఆపాలని, లేకుంటే ప్రజా ఉద్యమంలో కొట్టుక పోతారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, మానెం రాజబాపు, దుర్గారావులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికే ఉల్లాస్

-మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి



**మహాముత్తారం, ఆగష్టు 12, ప్రభాతవార్త** అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో కీలకం అని, సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతూ ఉందని మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి అన్నారు. మహాముత్తారం ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ మండల స్థాయి ఒక రోజు టీచర్లకు, వాలంటీర్స్‌కి శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. వయోజనులకు అన్ని రంగాలలో అవసరాలను అభిరుచులను సంతృప్తి పరచేలా వయోజన విద్య ఉపయోగ పడాలని, బాల్యంలో పొందలేక పోయిన ప్రాథమిక విద్యకు ప్రత్యామ్నాయంగా అందించేదే వయోజన విద్య అని, కేంద్ర ప్రభుత్వం నవ భారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఈ ప్రోగ్రాం రూపుదిద్దుకుందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలని గ్రామ స్థాయిలో ఉన్న అభ్యాసకులకు వారిద్వారా చదువు రాని వారికి చదువు నేర్పించాలని మండలాన్ని ముందంజలో నిలపాలని అన్నారు. మన రాష్ట్ర భాషా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధనాభ్యాసన సామాగ్రి రూపొందించారని, చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇచ్చి ఉన్నత చదువులు కొనసాగేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. అనంతరం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటికి చెందిన అడ్మిషన్స్ గోడ పత్రికను ఆవిష్కరించారు. మహాముత్తారం ములుగుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎంలు రామ్ సింగ్, దాసరి రాజేంద్ర ప్రసాద్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ కామిడి సతీష్ రెడ్డి, తిరుపతి, ఐకేపి ఏ పిఎం మాధవి, సిసి వనిత, రాంబాబు, ఆయా పాఠశాలల టీచర్లు అజ్మీరా రవీందర్, ఐ తిరుపతి, రవి నాయక్, కృపాకర్, నెహ్రూ, వెంకట్, బి అనిల్, నారాయణ, ఎంఆర్‌సి సిబ్బంది ఎం రోజా, జే కవిత, శ్రీనివాస్, సదయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కొరకై మంత్రికి వినతి

**కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త**

కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, డిజిటల్ లైబ్రరీ, మినీ స్టేడియం, ఎడ్యుకేషనల్ హబ్‌లను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సోమవారం రాత్రి కాటారం మండలకేంద్రంలోసిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ వినతి పత్రాన్ని అందజేశారు. అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో సహజ వరులు అయినటువంటి మట్టి, ఇసుక అక్రమంగా దోపిడి చేసి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ ప్రజల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు కిందిస్థాయి నుంచి హ్యూమన్ రైట్స్ కమిషన్ వరకు వినతులు అందజేసిన ఫలితం లేకపోయిందని, ఇప్పటికైనా మంత్రి స్పందించి అధికారులతో



కుమ్మక్కై అక్రమంగా దోపిడికి గురవుతున్న మట్టి, ఇసుక తవ్వకాలకు సహకరిస్తున్నా వారిని తక్షణమే అక్రమ తవ్వకాలకు పాల్పడ్డ వ్యక్తులపై అదేవిధంగా స్పందించని అధికారులపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. అదేవిధంగా కాటారం సబ్ డివిజన్ అభివృద్ధికై యువత, వ్యవసాయ కూలీలకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దానికోసం ఆర్థికంగా కాటారంను అభివృద్ధి చేసే దానికోసం కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, డిజిటల్ లైబ్రరీ, మినీ స్టేడియం, సకల సౌకర్యాలు ఉండే విధంగా స్కిల్ కోచింగ్ సెంటర్లతోపాటు విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా ఎడ్యుకేషనల్ హబ్‌ని ఏర్పాటు చేసి కాటారం సబ్ డివిజన్‌ని అభివృద్ధి చేసే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు శ్రీకాంత్ తెలిపారు.

## నేడు మహా లింగార్చన..

**కాళేశ్వరం, ఆగష్టు 12,ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థాన అనివెట్టి మండపంలో నేడు మహా లింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈవో ఎస్. మహేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. లింగార్చన కార్యక్రమం అనంతరం భజన, తీర్థ ప్రసాదముల వితరణ జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# కాటారం వార్త

## ఉల్లాస్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి..

-మండల విద్యాధికారిణి ఇంజంపల్లి శ్రీదేవి

-"ఉల్లాస్" అక్షరాస్యత శిక్షణ కాటారంలో విజయవంతం

-జెడ్పిహెచ్ఎస్ కాటారం వేదికగా ఎంఆర్పీల సమన్వయం



**కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త** జిల్లాలో అక్షరాస్యత శాతాన్ని పెంచే దిశగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న "ఉల్లాస్ - ప్రతి ఒక్కరికి అక్షరాస్యత" కార్యక్రమం కింద, కాటారం మండలంలోని జెడ్పిహెచ్ఎస్ కాటారం లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో ఎంఆర్పీలు నరివెద్ది సత్యనారాయణ, బొల్లం సతీష్ సమన్వయంతో, కోర్స్ డైరెక్టర్ !! ఎంఈఓ ఇంజంపల్లి శ్రీదేవి పర్యవేక్షణలో, పెద్దలకు చదువు ప్రాముఖ్యత మరియు బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు.

**-మండల విద్యాధికారిణి ఇంజంపల్లి శ్రీదేవి మాట్లాడుతూ..**అక్షరాస్యత జీవన ప్రమాణాన్ని మెరుగుపరచే తొలి అడుగు అని, ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో జ్ఞానం వ్యాప్తి చెందాలని" అన్నారు. ఎంఆర్పీలు నరివెద్ది సత్యనారాయణ, బొల్లం సతీష్ సంయుక్తంగా మాట్లాడుతూ.. గ్రామస్థాయి చదువు ప్రాచుర్యంతో సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి పాఠ్యపుస్తకాలు మరియు ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేశారు. శిక్షణలో ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్రీనివాసు, గోపి నాయక్, దేవ్ నాయక్, రమేష్ నాయక్, వివోలు ఐకెపి, ఎపిఎం, టి.రవీందర్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు..!

-యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుదాస్ సుందిళ్ల

**కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గంలో తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ నాయకులు సుందిళ్ల ప్రభుదాస్ మంగళవారం ఆరోపించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నాడు మంత్రిగా శ్రీధర్‌బాబు మంథని ప్రాంత రైతులకు, ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలనే దృఢ సంకల్పంతో చొరవ చూపించి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు వైఎస్ఆర్‌తో ప్రారంభించి 75 శాతం పనులు పూర్తి చేయిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పక్కన పెట్టి కూళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మేధావి గొప్పతనం ప్రపంచం చూసిందన్నారు. కాళేశ్వరం వల్ల ఉమ్మడి వరంగల్, కరీంనగర్ రైతులకు సంబంధించిన ఒక ఎకరా అయినా పండిందా అని అన్నారు.? అయినా బిఆర్ఎస్ నాయకుల బుద్ధి మారకుండా చిల్లర మాట్లాడుతూ అవాస్తవ ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందన్నారు. బిఆర్ఎస్ నియంత పాలన లాగా అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాలేదని బిఆర్ఎస్ నాయకులు గ్రహించాలన్నారు. రాబోయే 20ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ఆశీస్సులతో అధికారంలో ఉంటుందని తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని, వారి బుద్ధి మార్చుకోవాలని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరు మార్చుకోవాలి

చెన్నారావుపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త

జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు పద్ధతి మార్చుకొని సక్రమంగా పనిచేయాలని లేనిచో చర్యలు తప్పవని డీఆర్డీఏ పీడీ కౌసల్యదేవి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని రైతు ప్రాంగణంలో 16వ విడుత ఉపాధిహామి, సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన పనుల వివరాలను తనిఖీలో వెల్లడైన వాటిని సభలో వెల్లడించారు. ఈ సందర్భంగా కోనాపురం గ్రామంలో పని జరిగిన చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదని, ఒక్క బోర్డు కూడా పెట్టలేదన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శి ఈసీలు పనిచేసిన చోట ఏర్పాటు చేయలేదన్నారు. బోర్డులను ఏర్పాటు చేయకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి కూలీల సంతకాలు సరిగా లేవని, మస్టర్‌లో సరిపోవడం లేదని మండిపడ్డారు. కోనాపురం ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పనితీరును మార్చుకోవాలని పీడీ అతనికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని



ఆదేశించారు. అలాగే మండల కేంద్రంలోని ఉపాధి కూలీలకు రెండు వారాల డబ్బులు రాకపోవడంపై విచారణ చేపట్టాలన్నారు. కూలీలకు డబ్బులు ఇవ్వక జాప్యం చేయడం మంచిది కాదన్నారు. ఇందుకు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పీడీ మాట్లాడుతూ అధికారులు సిబ్బందితో పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం మిగతా గ్రామాల్లోని సోషల్ ఆడిట్‌పై నివేదిక కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఆర్డీఏ కృష్ణవేణి, ఎంపిడీవో శ్రీవాణి, విజిలెన్స్ అధికారి మాధవి, ఎస్ఆర్‌డి గంగరాజు, ఏపీవో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఎంపీడీవోకు ఘన నివాళి

నల్లబెల్లి ఆగష్టు 12 ప్రభాతవార్త



గతంలో నల్లబెల్లి ఎంపీడీవో గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న తీగల శంకర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీడీవో రవి తో పాటు సిబ్బంది ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎంపీడీవో రవి మాట్లాడుతూ మృతి చెందిన ఎంపీడీవో శంకర్ కుటుంబాని కి భగవంతుడు ధైర్యాన్ని నింపాలని ఆయన కోరారు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతి చెందిన ఎంపీడీవో చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ అబిద్ అలీ ఈజిఎస్ ఏపీవో వెంకటనారాయణ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. చీ

# మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

నల్లబెల్లి ఆగష్టు 12 ప్రభాతవార్త

మహిళా సంఘాలు సమాజంలోని అన్ని రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పుకృష్ణ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మదర్ తెరిసా మహిళా సమాఖ్య నూతన పాలక మండలి తోపాటు ఇటీవల ఏపిఎం గా విధుల్లో చేరిన సుధాకర్ ను తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టి సాంబయ్య ఆధ్వర్యంలో సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ నేడు అంతరిక్షంలోని ప్రయాణించే దశగా వెళ్తున్న మహిళామణులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు తమకు తాముగా లక్ష్యసాధన వైపు ముందుకు సాగాలన్నారు. అనంతరం నూతన పాలకమండలి అధ్యక్షురాలు జంగిలి మమత. కార్యదర్శి ఈర్ల స్వప్న.




కోశాధికారి ముత్యాల మోనిక తోపాటు ఇటీవల విధుల్లో చేరిన ఏపీఎం సుధాకర్ ను తాసిల్దార్ ముప్పు కృష్ణ చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సిబ్బంది తోపాటు దళిత విద్యావంతుల వేదిక సభ్యులు తాసిల్దార్ ముప్పుకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల సభ్యులు సిఏలు తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా పాఖాల

ఖానాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు గత రెండు రోజులుగా అప్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు వచ్చి చేరడంతో సరస్సు నిండుకుండలా మారింది. పాఖాల సరస్సు పూర్తి సామర్థ్యం 30 అడుగులు కాగా మంగళవారం సాయంత్రం వరకు 28 ఫీట్ల 5 ఇంచులకు చేరుకుంది. మరో అడుగున్నర నీరు చేరినట్లయితే సరస్సు మత్తడి పడుతుందని ఆయకట్టు రైతులు, పర్యటకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాఖాల చెరువు దాదాపుగా 30వేల ఎకరాలలో వరిసాగు అవుతుంది. ఈ సంవత్సరం కూడా మత్తడి పడనుండటంతో నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజలు రెండు పంటలు ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలతో అలుగు పోస్తున్న చెరువులు



దుగ్గొండి, ఆగష్టు 12, ప్రభాతవార్త

గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల చెరువులు, నిండుకొని అలుగులు పోస్తున్నాయి. మంగళవారం ఉదయం మండలంలో కురిసిన 84.2 మిల్లీ లీటర్ల వర్షంతో చెరువులు అన్ని జల కళతో కళ కళలాడుతున్నాయి. దీంతో మండలంలోని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తూ ఆనందం వెల్లిబుచ్చుతున్నారు. దుగ్గొండి పెద్ద చెరువు, వెంకటపురం ఊరకుంట, పోనకల్ కొత్తచెరువు, చలపర్తి సింగరాయిచెరువు అలుగులు పోస్తున్నాయి. వర్షానికి గ్రామాల్లో చెరువులన్ని నీరు సమృద్ధిగా చేరి రైతాంగానికి రెండు పంటలు పండే అవకాశం ఉందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు నాట్లు

# రైతు బీమా పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

దుగ్గొండి, ఆగష్టు 12, ప్రభాతవార్త



కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి మాధవి అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సంతకం చేసిన పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులు అర్హులన్నారు. 18 నుండి 59 సంవత్సరాల రైతులు తేది 14-08-1966 నుండి 14-08-2007 వరకు రెండు తేదీలు కలుపుకొని ఉన్న రైతులు మాత్రమే అర్హులన్నారు. రైతులు స్వయంగా వచ్చి రైతు వేదికలో దరఖాస్తు అందజేయాలన్నారు. జతచేయాల్సిన పాత్రాలు, దరఖాస్తు ఫారం, ఆధార్‌కార్డు, రైతుభూమి పాస్‌పుస్తకం, జిరాక్స్, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలన్నారు. దరఖాస్తు చివరి తేది 13-08-2025 వరకు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వైజయంతి, రాజేష్, విజయ్‌కుమార్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ అరెస్టును ఖండించిన మోడెం ఎల్లగౌడ్

ఖానాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త



రాహుల్ గాంధీ నీ అక్రమ అరెస్ట్ బీజేపీ నిరంకుశ ధోరణి అని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ఖండించారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానప్రతిపక్ష నాయకత్వంలో ఉన్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టులను యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈవీఎంల టెంపరింగ్‌పై బహిరంగంగా మాట్లాడి, సాక్ష్యాలతో ప్రశ్నలు లేవనెత్తినందుకే అరెస్టులు జరగడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనం అని వారు విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వమే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం దేశ చరిత్రలో నల్లపుట పుటగా మిగులుతుందని స్పష్టం చేశారు."సత్యాన్ని ఉచ్చరించిన వారిని అరెస్టు చేయడం – ప్రజాస్వామ్యానికి ద్రోహం అని అన్నారు.,

# ఐరన్ లోపం ఉన్నవారు ఆకు కూరలు తీసుకోవాలి

దుగ్గొండి, ఆగష్టు 12, ప్రభాతవార్త

ఐరన్ లోపం ఉన్న ప్రతి ఒక్కరు ఆకు కూరలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం రక్తహీనతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐరన్ లోపం ఉన్న ప్రతి విద్యార్థి బీట్‌రూట్, క్యారెట్, కర్జూర మునిగాకులు, బెల్లం, పల్లిపట్టీలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అనంతరం బాలికలకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, డాక్టర్ భరత్‌కుమార్, ఏఎన్ఎం కోమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భారీవర్షంతో నెలకూలిన చెట్లు

నెక్కొండ, ఆగష్టు 12, ప్రభాతవార్త



నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి బీసీ కాలనీ సమీపంలో పెద్ద చెట్టు విరిగి ఆర్అండ్‌బి రోడ్డు మీద పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ జేసీబీని పిలిపించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు వాహనదారులు ఆవుల శ్రీనివాస్‌ను అభినందించారు.

# యూరియా అందించాలని బి ఆర్ ఎస్ నాయకుల ధర్నా

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములో ఉన్న రైతన్నలకు సకాలములో యూరియా సరఫరా చేయాలనీ బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో ధర్నా చేశారు.కార్యక్రమానికి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు పాల్గొని మాట్లాడారు.సకాలములో రైతులకు ఎరువులు అందించలేని కాంగ్రెస్ కు బుద్ది చెప్పాలని కోరారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

అత్యవసరం అయితేనే బయటికి రండి.
చేపల వేటకు, ఫోటో సెల్ఫీలు, వీడియో రీల్స్ కొరకు చెరువులు, కుంటల వద్దకు వెళ్ళవద్దు.
క్షేత స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలి.
నిరక్ష్య్ర్యం వహిస్తే చర్యలు తప్పవు
.గ్రామాల్లో టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయండి.
జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో ఏఎస్పి శివంఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను, బాధ్యత లను సజావుగా నిర్వర్తించాలన్నారు ఎలాంటి నిరక్ష్య్ర్యం వహించిన చర్యలు తప్పవన్నారు కాజ్ వే ల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్త లు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించా లన్నారు. శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు.పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడా లని....వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ శాఖ అధికారులు తమ పరిధిలో గల సిబ్బందితో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు.టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 180042 57109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధి కారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జల మాయ మైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగు తుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహ కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# చీకట్లో ఉన్న రహదారికి వెలుగులు

## ఎట్టికేలకు వార్త కథనానికి స్పందించిన అధికారులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర 163వ జాతీయ రహదారి, సెంట్రల్ లైటింగ్ ఉన్న విద్యుత్ వెలుగులేసున్న అనే వార్త కథనానికి అధికారులు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం సమయంలో సెంట్రల్ లైటింగ్ వెలిగే విధంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో గత కొన్ని నెలలుగా రహదారి మీద ఉన్న సెంట్రల్ లైటింగ్ వెలగడం లేదని ఈనెల 11వ తారీఖున వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు. పసర గ్రామంలో వెలగని సెంట్రల్ లైటింగ్ చూసి స్పందించిన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్యా జంపన్న అధికారులను పత్రికా ముఖంగా ప్రశ్నించగా దినపత్రికలలో వచ్చిన కథనాలను చూసి స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు. అలాగే పసర గ్రామ కార్యదర్శి రఘు వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి, ములుగు జిల్లా నుంచి టెక్నీషియన్లను రప్పించి పస్రా గ్రామ సిబ్బందితో కలిసి ఎన్నో నెలల నుండి లైట్లు వెలగక పోవడానికి గల కారణాలు ఏంటో తెలుసుకొని పరిష్కరించి సోమవారం రాత్రి నాటికే రహదారి మీద వెలుతురులు వచ్చే విధంగా సెంట్రల్ లైటింగ్ సిస్టం సమస్యలను పరిష్కరించి వెలుతురులు వచ్చే విధంగా కృషి చేశారు. గత ఆరు నెలల నుంచి సెంట్రల్ లైటింగ్ ఎలుగకపోవడానికి కారణం,పసర గ్రామపంచాయతీ



కార్యాలయంలో పనిచేసే ఎలక్ట్రిషన్ కి సెంట్రల్ లైటింగ్ సిస్టం గురించి టెక్నీషియన్ తెలియకపోవడంతో, ఇన్ని నెలలు చీకట్లో ఉండడానికి కారణమని ములుగు టెక్నీషియన్ బాలు అన్నారు.గ్రామ ప్రజలు సోమవారం నాడు రహదారి మీద వెలుతురులు ఉండే సరికి గ్రామ ప్రజలకు ఎంతో సంతోషంగా ఉందని దీనికి కారణమైన గ్రామపంచాయతీ కార్యదర్శి అయిన రఘు ను మెచ్చుకున్నారు.అనంతరం రఘు మాట్లాడుతూ, మునుముందు గ్రామంలో డ్రైనేజీ సమస్యలు,అంతర్గత రహదారుల సమస్యలు,డ్రైనేజీ వ్యవస్థ, గ్రామంలో 14 వార్డులు ఉన్నాయి వార్డులలో వీధిలైట్లు వీధిలైట్లు వెలగడం లేదని, నా దృష్టికి వచ్చింది. అన్ని వార్డులలో వీధిలైట్లు వెలిగేలాగా చూస్తామని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏ ఇతర సమస్యలు ఉన్న తనకు తెలపాలని, తెలిసిన వెంటనే గ్రామ సమస్యలు ఏది అయినా గ్రామపంచాయతీ తరపున పరిష్కరిస్తాము అని రఘు అన్నారు.

# మేడారం సమీప అడవిలో అభివృద్ధి పనులు

*ప్రభాతవార్త ఆగస్టు 12 మేడారం*

సమీప అడవుల్లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి. గడసిన రెండెండ్ల కిందట ఇదే ఆగస్టు లో 30 తేదీన గాలిదుమారంతో కూడిన తుపాన్ వచ్చిచెట్లన్ని సగానికి విరిగి కూలాయి. ఈక్రమంలో కేంద్ర,,రాష్ట్ర విభాగాల ఫారెస్టు ఉన్నతాదికారులు అభివృద్ధి చేపట్టెందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపుల 6 కిలోమీటర్ల వైశాల్యంతో చెట్లను కాపాడేందుకు లక్షలాది రూపాయలతో పెన్సింగు వేసెపనులు చేపట్టారు. అదేవిదంగా పెద్దచెట్ల మద్యలో మొక్కలను నాటించారు. మరో కోటిరూపాయలతో రోడ్డుకు సమీపం చెట్లలో వాచ్ టవర్ ను నిర్మించారు. ఈపనులే కాకుండా అడవి అందాలను పర్యాటకులు తిలకించుటకు ,రోడ్లను నిర్మించారు. నాలుగు విభాగాలుగా మొరంతో కూడిన రోడ్లను అభివృద్ధిచేయించారు. తాడ్వాయిలోని వనకుటీరాల సమీపంలో నిర్మించిన రోడ్డుద్వార వాహనాలలో అడవిలో పర్యాటకులు విహరించ వచ్చును. అడవుల్లో అందాలను చూసి ఆహల్లాదం పొందవచ్చును. అడవుల్లో కోట్టాది రూపాయలతో చేపట్టిన అభివృద్ది పనులను వైల్డ్ లేఫ్ రేంజర్ ,,సెక్షన్ అధికారులు,, బీటదికారులు, బేష్ క్యాంపు సిబ్బంది, ఎంతొకృషి చేస్తున్నారు, ఎండనక, వాననక పనులు పూర్తిచేసివిధంగా పాటు పడుతున్నారు .సబ్ డివిజనల్ అదికారి( ఎఫ్ డి ఓ) మేడారం సమీపంలోని అడవులను సంద ర్శించారు. పనులను పరశీలించి రేంజర్,తోపాటు సిబ్బందిని అభినందించారు. చేస్తున్న పనులు బాగున్నాయని సంతృప్తిని వ్యక్తం చేశారు. కూలిన చేట్లు కూడచిగురించి పెరుగుతున్నాయి.



ఈ నెలాఖరులో పనులన్నీ పూర్తిక ావస్తాయని ఫారెస్టు ఉన్నతాదికారులు తెలిపారు. రెండొ దఫాగా వనకుటీరాల మరమ్మత్తు పనులు చేపట్టేది ఉందన్నారు. రూ 4,,50 కోట్లతో ఈపనులు చేపడుతారని తెలిపారు. వనకుటీరాలు గతంలో మాదిరిగా కాకుండా ఆదునిక టెక్నాలజితో చేపట్టనున్నట్లు తెలిపారు. ఏడాది కాలంలో ఈపనులు చేపట్టేందుకు పక్కాప్రణాళికలు రూపొందించారు. అడవిలోకి వెల్లెందుకు కాలిబాటలు చేయించారు.

# ములుగు వార్త

## ఈకేవైసీ ప్రక్రియలో కలెక్టర్ దిశా నిర్దేశం

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త*

జిల్లా సంక్షేమ అధికారి మహిళా పిల్లల వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ములుగు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాలుగు ప్రాజెక్ట్ సిడిపిఓలు, ఎమ్మార్వోలు, ఎంపీలు సూపర్వైజర్లు, ఆధార్ సెంటర్ నిర్వాహకులు, పోషణ అభియాన్ సిబ్బందితో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో భాగంగా అంగన్వాడి టీచర్లు చేయవలసిన ఈకేవైసీ,ఎఫ్ఆర్ఎస్ పై సమావేశం ఏర్పాటు చేయగా సిడిపిఓలు సూపర్వైజర్లు ఈకేవైసీ,ఎఫ్ఆర్ఎస్ పై ఎదుర్కొంటున్న సమస్య లపై జిల్లా కలెక్టర్ కి వివరించారు.జిల్లా కలెక్టర్ ఈకేవైసీ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలపై రీమార్క్స్ కోరడం జరిగింది.ప్రతి సూపర్వైజర్ లబ్దిదారులను వెంటబెట్టుకొని ఆధార్ కేంద్రానికి తీసుకొని వెళ్లి ఆధార్ అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో భాగంగా ఎమ్మార్వోలకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నా, అంగన్వాడి లబ్ధిదారులకు వెంటనే మూడు పని దినములలో సర్టిఫికెట్ జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిడ్డ పుట్టినప్పటి నుండి సంవత్సరంలోపు పిల్లలకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కొరకు ఎంపీఓలను,సంవత్సరం తర్వాత అయితే ఎమ్మార్వో లను ఆశ్రయించాలని సూచించారు.ఈ కేవైసీ ప్రక్రియ స్టేటస్ రోజువారిగా ఎన్ని దరఖాస్తులు క్లియర్ అయ్యాయో,ఎన్ని పెండింగ్లో ఉన్నాయో అనే రిపోర్టు రోజువారిగా సమర్పించాలని ఆదేశించారు. ఈకేవైసీ ప్రక్రియ త్వరగా ముగించి అంగన్వాడి లబ్ధిదారులకు అందాల్సిన ఐసిడియస్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఓలకు, సూపర్వైజర్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 9 మండలాల ఎంపీవోలు, ఎమ్మార్వోలు, సిడిపిఓ ఏటూరు నాగారం ప్రేమలత,సిడిపిఓ ములుగు శిరీష, సూపర్వైజర్లు,ఈడీఎందేవేందర్,ఆధార్ కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## వెంకటాపురం సిఐను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వెంకటాపురం సిఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన ముత్యం రమేష్ ను వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ను వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి సత్కరించ్నడ జరిగింది. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ స్థానికగా ఉన్న ప్రధాన సమస్యల గురించి వివరించడం జరిగింది. ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి, పశువుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




## ముంపు ప్రాంత ప్రజల అప్రమంతంగా ఉండాలి

### పసర ఎస్సై అచ్చ కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** రెండు రోజుల నుంచి వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ముంపు ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రహిస్తున్నాయని, గుండ్ల వాగు ప్రాజెక్టు లోకి 25 అడుగులు గల నీటి సామర్థం కి వరద నీరు వచ్చి చేరి మత్తడి ప్రవహిస్తుందని, ప్రవాహం పెరుగు తుండడంతో ముంపు ప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా చేపల వేట కి వెళ్లొద్దని, వర్షం తగ్గే వరకు పశువులని, మేకలని ఇంటి దగ్గరే మేపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు , అత్యవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలిని,. ముంపు ప్రాంత ప్రజలు ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పస్రా పోలీస్ స్టేషన్ నంబర్స్ 8712670085, 8712670086 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని లేదా ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 12:** బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొళ్ళు చక్రవర్తి ఆధ్వర్యంలో79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఏటూరునాగారంబస్ స్టాండ్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి ,మానవహారం నిర్వ హించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎస్టి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ హాజరై మాట్లాడుతూ 79 సంవత్స రాల స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని ప్రపంచ దేశానికి భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతి క గా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని పిలుపునిచ్చారు .భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యం లో భారత దేశం విశ్వ గురువు గా ఆవిర్భవించి ప్రపంచదేశాలు అన్ని కూడా భారత దేశానికి తలవంచే పరిస్థి ఉంది అని అన్నారు ..దేశమంటే భారతదేశం పౌరులు అంటే భారతీయులు ప్రపంచ దేశాలు కూడా నేడు భారతదేశం వైపు ఎదురుచూస్తున్నాయి, మేకింగ్ ఇండియాతో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలవడం మనందరి ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు. భారత




దేశసంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు ప్రపంచ దేశాలలో కూడా ఈరోజు జైశ్రీరామ్ అనే నినాదాలతో రామ నామం ఉండాలని కోరుకుంటూ ప్రపంచ దేశాలు కూడా హిందుత్వాన్ని స్వీకరించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో 72 సంవత్సరాల పాలనలో భారత్ దేశం యొక్క సంస్కృతి సంప్రదాయములను పాతివేసిందని విమర్శించారు .మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను దేశభక్తిని ప్రతి ఒక్క భారత పౌరునికి అంకితం చేసే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన చేస్తున్నారని అన్నారు .ఐదు సంవత్సరాల రామ జన్మభూమి నీపరిష్కారం చేసిన ఘనత మోడీది అని అన్నారు .త్రిపుల్ తలాక్ ఆర్టికల్ 370 వంటి పరిష్కారాలను సుమాయాసంగా పరిష్కరించిన ఘనత మోదీ అని అన్నారు .భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేయదని దేశం కోసం ధర్మం కోసం సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం పని చేస్తుందని అన్నారు .ఈరోజు ఆపరేషన్ సింధూర్ విజయాలతో ప్రపంచ దేశాలకు కూడా భారతదేశం యొక్క ధైర్య సాహసాలను ప్రపంచ దేశాలకు చూపించిన ఘనత భారత సైన్యందని అన్నారు. భారతదేశాన్ని హిందూ దేశంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ యొక్క అంతిమ లక్ష్యం అనే అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓ బి సిమోర్చ కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య ,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం , ఎస్ సి మోర్చ జిల్లా అధ్యక్షులు వవిలాల జనార్ధన్ ,నెహ్రూ యువ కేంద్ర కేంద్ర కమిటీ నామినేటెడ్ సభ్యులు కందడి సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇమ్మడి రాకేష్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శులు కందడి ఎలేందర్ రెడ్డి, కర్నె సంపత్, స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడిచర్ల రాజశేఖర్, ఉపదక్షులు యానాల చంద్రారెడ్డి, దుర్గం దుర్గా రావు, అటిక నాగేశ్వర్ రావు, మండల కార్యదర్శి నరాల రవి మండల నాయకులు ఎర్రల ఎల్లయ్య , ఇర్సవడ్ల జగన్, లొటపె టల అజిత్ , సుంకరి ప్రవీణ్,దుర్గం శ్రవణ్, పోరెడ్డి వెంకన్న , పడిదెల సురేందర్ , కత్తెర శ్రీను , విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలై న కరెంటు కష్టాలు

### బడే నాగజ్యోతి..టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 12** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు.ఈరోజు తాడ్వాయి మండలంలోని మేడారం గ్రామంలో ఉన్న కరెంటు సబ్ స్టేషన్ రైతులతో కలిసి సందర్శించి కరెంటు సమస్యల మీద అక్కడి అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం చుట్టుపక్కల గ్రామాలకు త్రి ఫేస్ కరెంటు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, గత కొన్ని రోజుల నుండి కరెంటు సక్రమంగా రావడం లేదని రైతులు తెలిపినట్లు ఆరోపించారు అరకోరుగా వర్షాలు పడుతున్నాయని పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారని, రాత్రి సమయాల్లో కరెంటు ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులతో మాట్లాడిన కూడా మాపైన ఉన్న అధికారులు చెప్పున్న ప్రకారం కరెంటు ఇస్తున్నామని సబ్ స్టేషన్ లో ఉన్న అధికారులు తెలిపారని ఆమె పేర్కొన్నారు . కాంగ్రెస్ అంటేనే కష్టాలు... కష్టాలు అంటేనే కాంగ్రెస్ అని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో కాలిపోయే మోటర్లు పేలు పోయే ట్రాన్స్ఫార్మర్లు తప్ప 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని ఆమె ద్వజమెత్తారు పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ ఇచ్చి రైతులను రారాజు చేస్తే, 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 గంటలలోపే రైతులకు కరెంటు ఇచ్చి రైతులను ఇబ్బంది చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని ఆమె దుయ్యబట్టారు. మూడు నెలలు గడుస్తున్నా కూడా సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్న కూడా ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆమె విమర్శించారు. ఎద్దేడిసిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యం తో ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవని ఆమె అన్నారు. మూడు సంవత్సరాలు గడిస్తే మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మళ్లీ రైతు రారాజు అవుతాడని ఆమె అన్నారు రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే రైతులతో కలిసి ములుగు జిల్లాలలో ఉన్న మంత్రి సీతక్క క్యాంపు ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేస్తామని ఆమె హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, జిల్లా నాయకులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, దుర్గం రమణయ్య, కోట సురేష్ గౌడ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో ఐటిడిఏ కార్యక్రమం

### ఆశ్రమ పాఠశాలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి మౌలిక వసతులు కల్పించాలి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 12 :** ఆశ్రమ పాఠశాలలో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పాఠశాలల్లో, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ,కళాశాల సమయం లో విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని, కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వై జంక్షన్ నుంచి ర్యాలీతో చలో ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఐటీడీఏ ఏపీఓవసంతరావు ,డిడి పోచం కు సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ బిల్లులు విడుదల గాక వార్డెన్లకు రోజురోజుకు ఖర్చులు అధిక మై భారం అవుతున్నది తప్ప బిల్స్ అయితే విడుదల కావడం లేదనీ వార్డెన్లు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. అధికారులు స్పందించి పెండింగ్లో



ఉన్న మెస్, కాస్మోటిక్ బి ల్స్ వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో పూర్తిస్థాయిలో టీచర్లు లేరని, బాత్రూంలు మరుగు దొడ్లు, హాస్టల్లో ఫ్యాన్లు, పూర్తి స్థాయిలో లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు, గర్ల్స్ హాస్టల్లోగర్ల్స్ వర్కర్లే ఉండాలనీ అన్నారు.అదేవిధంగా రాయనీ గూడెం ఆశ్రమ పాఠశాలలో మరుగుదొడ్లు పూర్తి స్థాయిలో లేవనీ వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. తుపాకులగూడెం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మంగపేట ప్రాంతాల నుంచి డిగ్రీ ఐటిఐ జూనియర్ కళాశాలకు వందలాది మంది విద్యార్థులు ప్రతిరోజు వస్తున్నారని , కళాశాల సమయంలో బస్సు సౌకర్యం లేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతిరోజు ప్రైవేటు వాహనాలకు రావాలంటే ఆర్థికంగా భారమై చదువులు మార్గమధ్యలోనే ఆగిపోతున్నా యనీ, కళాశాలల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు .అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కేజీ రివర్స్మెంట్ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,పీ జ్ రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాక పేద మధ్య తరగతి విద్యార్థుల ఉసురు పోసు కుంటున్నారని వారు ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో దశల వారి పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, టి, ఎల్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు కోకిల బాలు, జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, మండల నాయకులు రాకేష్, సాంబశివరావు, హేమంత్ ,జస్వంత్ సంతోష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసర లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర 163 వ జాతీయ రహదారిపై, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా బిజెపి అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై, సెయింట్ మేరీస్ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి మంగళవారం సెయింట్ మేరీస్ పాఠశాల నుండి, పసర జాతీయ రహదారిపై, పసర చౌరస్తా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృడమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి, మన సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల యొక్క ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించింది అన్నారు. 79 వ సంవత్సరాల స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్టా గౌరవంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తులు చాటుదాం.అని పిలుపునిచ్చారు. అలాగే ఇది గొప్ప సుసంపన్నమైన, బలమైన ఆత్మ నిర్బర్ భారత్ కు నిదర్శనం. ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం తర్వాత దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకాన్ని చేతబూని దేశభక్తి కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారు.ప్రజలంతా చిన్న పెద్ద ధనిక, పేద అనే తేడా లేకుండా జాతీయ పతాకాన్ని (హర్ ఘర్ తిరంగా) కాలనీ లలో, పల్లెలలో ప్రతి ఇంటి పైన కట్టుకోవాలని, తద్వారా జాతీయవాద భావాన్ని కలిగి ఉండాలని, ఇటువంటి కార్యక్రమాలు మనలో ఐక్యతను కలిగి ఉండటానికి తోడ్పడుతుంది. ఈ భావన మన దేశ సమగ్రత, సమైక్యతను కాపాడుకోవడానికి ప్రతీకగా ఆకాంక్ష తో కలిగి ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల క్రిష్ణాకర్ రావు , జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి , మహిళా మోర్చా నాయకురాలు చందా జ్యోతి , ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి మేరుగు సత్యనారాయణ , కర్ర సాంబశివరెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు , వంగాల సోమిరెడ్డి , మంజ్యా నాయక్ , పూజరి శ్రీనివాస్, ఆకుల రవిందర్ పాల్గొన్నారు.



# వినాశనకర విధానాలతో దూరమవుతున్న విద్యా వైద్యం

ఉచిత విద్యా వైద్యంకై ప్రజా పోరాటాలే శరణ్యం

ఎ ఐ ఎఫ్ డి వై ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర సదస్సులో

ప్రొఫెసర్‌వినాయక రెడ్డి

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

*ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*





పాలకుల వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మంగళవారం అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, గాదగోని రవి గార్లు మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందని కానీ వాటికి మూల కారణమైన విద్య వైద్యాన్ని వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత దూరంలో ఉంచారని ప్రభుత్వ రంగంలో కొనసాగాల్సిన విద్యా వైద్య రంగాలను నీరుగార్చి ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించాలని 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ సరళీకరణ ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారని ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఆస్పత్రులు పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందని, కనీస మౌలిక సదుపాయాలు లేకపోయినా ప్రైవేటు విద్యాసంస్థలను ప్రైవేటు ఆసుపత్రులను పట్టించుకునే నాధుడే లేరని అన్ని వ్యాపారాల కంటే విద్యా వైద్య వ్యాపారం కొన్ని వందల రెట్లు జరుగుతున్నదని ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని విపరీతమైన ఫీజులను దండుకుంటున్న కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్, గడ్డం నాగార్జున, బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కున్నభ సుకన్య నర్ర ప్రతాప్ మంద రవి, కొత్తకొండ రాజమౌళి, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్, రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింగిళి కళాశాలలో రెండు రోజుల హిస్టరీ రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 12 :*



స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 13 మరియు14 తేదీలలో "కాకతీయాస్ టెంపుల్స్ ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్" అనేఅంశంపై రెండు రోజుల హిస్టరీ రాష్ట్ర స్థాయి కార్యశాలను ప్రారంభిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టనెంట్ ప్రొఫెసర్ బి.చంద్ర మౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లా డుతూ ఓరుగల్లును పరిపాలించిన కాకతీయులకాలంలోనిదేవాలయాలు, శిల్పకళా విశిష్టతలను తెలియ జేయడానికి నిర్వహించే రెండు రోజుల స్టేట్ లెవెల్ హిస్టరీ వర్క్ షాప్ విద్యావంతులకు , విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంద న్నారు.సదస్సు కన్వీనర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ రూసా ( రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ ) సహకారంతో నిర్వ హించనున్న ఈ రాష్ట్ర స్థాయి చరిత్ర కార్యశాలలో మేధావులు,ఆచార్యులు విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు, ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యశాలను విజయవంతంచేయాలని,కాకతీయుల దేవాలయ నిర్మాణం,శిల్పకళా వైభవ విశేషాలను,వాటి ప్రాధాన్యతను తెలియజేయ డానికి ఈ వేదికను అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం.అరుణ,కళాశాల వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

*ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేకమని, ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద టిఎస్ఎఫ్, పిఎస్ఎఫ్, విసికె ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ధర్నాలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కన్నం సునీల్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూనూరు రంజిత్ గౌడ్ తదితర సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. దేశంలో బలమైన ప్రతిపక్ష స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఇవిఎం లను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఇవిఎం రద్దుతో పాటు దొంగ ఓట్లను తొలగించడం కోసం జరిగే పోరాటంలో రాజ్యాంగ శక్తులు రాహుల్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆశీర్వాదం, గునిగంటి శ్రీనివాస్, దయాల సుధాకర్, ఇజ్జగిరి సురేష్, జన్ను పద్మ, ఆరేపల్లి త్రివేణి, అడ్లూరి పద్మ, శామంతుల శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు కన్నాల రవి, రామంచ శ్రీను, నాగారం మనీతేజ, బన్నీ, జరిపోతుల వంశీ కృష్ణ, తోట రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ డీఎం లకు మెమోరాండం లు సమర్పించిన ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులు



*ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులు వరంగల్ రీజియన్ లోని డిపో మేనేజర్లకు మంగళవారం మెమో రాండం సమర్పించారు. ముఖ్యంగా రిటైర్ అయిన ఉద్యోగులందరికీ 2017 ఆర్ పి ఎస్ బకాయిలను వెంటనే చెల్లించాలని, టెర్మినల్ లీవ్ ఎన్కాష్మెంటు వెంటనే చెల్లించాలని, గతంలో మాదిరిగా రిటైర్మెంట్ అయిన రోజునే గ్రాడ్యుటీ చెల్లించాలని, అలాగే బకాయి ఉన్న డిఫరెన్స్ గ్రాడ్యుటి తక్షణమే చెల్లించాలని, సి సి ఎస్ సెటిల్మెంట్లు ఏ నెలకి ఆనెలే చేసి ఇవ్వాలని, ఆర్ ఎం ఎస్ ఎస్, పీడీల వడ్డీని ప్రతినెల బకాయి లేకుండా చెల్లించాలని, డిడి చెల్లించిన వారందరికీ అదే నెలలో హయ్యర్ పెన్షన్ శాంక్షన్ చేయాలని , ఎఫ్ పి ఎస్ లో తిరస్కరించబడిన ప్రతి అప్లికేషన్లు వెంటనే సవరించి వారికి హయ్యర్ పెన్షన్ శ్యాంక్షన్ చేయాలని, సూపర్ లగ్జరీ బస్సులో రిటైర్ అయిన భార్యాభర్తలు ఇద్దరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని, ఎస్ ఆర్ బి ఎస్ లైఫ్ సర్టిఫికెట్ పి ఎఫ్ వలె ఆన్లైన్ అవకాశం ఇవ్వాలని, తార్నాక హాస్పిటల్ లో భార్యాభర్తలిద్దరికీ ప్రతి సంవత్సరం ఒకసారి ఫుల్ బాడీ చెకప్ చేయాలని తదితర అనేక అంశాలతో మంగళవారం ప్రతి డిపో వద్ద ధర్నా నిర్వహించి డిపో మేనేజర్లకు మెమోరాణములు సమర్పించారు.

## చుట్టూ నీళ్లలో తుంగ

ఇండ్లలో సర్పాల సయ్యాట

పిచ్చి మొక్కలతో దారి బంద్

నిత్యం బురద, విష కీటకాల భయం

*( పరకాల ప్రభాత వార్త )*

ఆ లోతట్టు ప్రాంతం రెండు దశాబ్దాలుగా గుర్తింపు నోచుకోకపోవడం గమనార్హం. ఆ రెండు దశాబ్దాల కాలంలో పదేండ్లు బిఆర్ఎస్ కు చెందిన ప్రజాప్రతినిధులే ప్రతినిత్యం వహించారు. నీళ్లు ప్రవహించే మార్గాలు కబ్జాకు గురి అవుతున్న పురపాలక అధికార వర్గం పట్టించుకోక పోవడానికి సాక్ష్యం పరకాల హుజురాబాద్ రహదారిలో ఉన్న కల్వర్టు. ఇతర మార్గం గుండా వర్షపు నీరు ప్రవహించే పరిస్థితి ఉండగా అడ్డంగా చెక్ డ్యాం లాంటి డ్రైనేజీ నిర్మించి ఆనాటి ఒక ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతావాసులపై దారిద్యాన్ని మిగిల్చాడు. ఆ ప్రాంతంలోని నివాసులు ఇంటి చుట్టూ నీళ్లలో దొంగ నడిచే మార్గాన్ని మూసివేసింది అయినా పురపాలక సంఘం చర్యలు శూన్యం. ఇండ్లలో పాములు సయ్యాటలాడుతుంటే జడుసుకొని యజమానులు అంత ఇండ్లలో నివసిస్తున్నారు. ఆ ప్రాంతంలో అద్దెకు ఉన్నవారు ఒకటి రెండు నెలలకే ఇల్లు ఖాళీ చేసి వేరే ప్రాంతానికి పోతున్నారు. ఇదంతా చోటు చేసుకున్న లోతట్టు ప్రాంత మమతా నగర్ కావడం గమనార్హం. పరకాల పురపాలక సంఘానికి ఆ ప్రాంతవాసులు సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ మీ ఖర్మ అన్న రీతిలో బాధితుల పట్ల వ్యవహరించడం ఆ ప్రాంతవాసులకు ఆగ్రహం కలిగిస్తోంది. ప్రతి వర్షాకాలంలో దామెర చెరువు వరద నీరు వచ్చిన సమయంలో లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలలో ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి వెంటనే నివారణ చర్యలు చేపట్టండి అని ఆదేశించడం రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న తంతు. ఎన్నెన్నో కల్లిబొల్లి హామీలు బూడిదలో పడుకున్న శునకం లేచి ఒళ్ళు విదల్చుకొని పరిగెత్తే లాంటి ఉదంతాలు సందర్శనలో ఇచ్చిన ఆదేశాలు ఆ ప్రాంతం నుంచి వెళ్ళిపోగానే వారికి గుర్తుకు రాదని ఆ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా లోతట్టు ప్రాంతాలను సందర్శించి తన పాలన కాలంలో ఎలాంటి పనులు చేపట్టకపోవడం కాంగ్రెస్ ప్రజా పాలనకు దర్పణం పడుతోందని బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు పంజాల రమేష్, ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భవించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు



కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలల్లో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి జిల్లా ఉపాధ్యక్షులు పాలక పవన్ జిల్లా నాయకులు లవన్, ధర్మేంద్ర, శివకుమార్, రమ్య లావణ్య, కిరణ్ కుమార్, అనిల్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డివిజన్ వ్యాప్తంగా భారీ వర్షాలు

*నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*



నర్సంపేట డివిజన్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంలో చెరువులు, కుంటలు నిండుకున్నాయి. దీంతో డివిజన్ వ్యాప్తంగా రైతులు ఎంతో సంతోషంతో వ్యక్తం చేసి వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టి ముమ్మరంగా వరినార్లు వేస్తున్నారు. డివిజన్లోని ఖానాపురం మండలంలో ఉన్న పాఖాల సరస్సు 31 ఫీట్లకు గాను 27 ఫీట్లకు నీరు చేరుకోవడంతో పాఖాల చెరువు నిండుకుండలా పులకరిస్తుంది. అదేవిధంగా మాదన్నపేట చెరువు 17 ఫీట్లు ఉండగా సోమవారం అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షానికి మత్తడి పడింది. అదేవిధంగా నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి గుండా పోయే వట్టేవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. మండలంలోని గురిజాల సమీపంలో ఉన్నలో లెవల్ కాజ్వేపై నుండి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు నిండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులన్ని జలకళను తలపిస్తున్నాయి.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

*నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని హెచ్ఎం రామకృష్ణ అన్నారు. పట్టణంలోని జడ్పిహెచ్ఎస్లో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గన్నేరు, గులాభి, టెకోమా, బోగన్విల్లియా వంటి మొక్కలు నాటారు. ప్రతీ విద్యార్థి తన తల్లి పేరుపై మాకే నామ్ ఏక్ పేడ్ ఒక మొక్క నాటారు. ప్రతీ విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని దానిని సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ నవీన్కుమార్, సూపరిండెంట్ స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చీ

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్రెడ్డి

*నెక్కొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రానికి చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపి రెడ్డి తల్లి చల్లా లక్ష్మి మ్మ అనారోగ్యంతో మరణించగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బనోత్ సింగులాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్.కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, రామలయ కమిటి చైర్మన్ కొమ్మరెడ్డీ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల ఉప అధ్యక్షులు పోలిశెట్టి భాను తదితరులు పాల్గొన్నారు



## మండలంలో విస్తారంగా కురిసిన భారీ వర్షం

*చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలో విస్తారంగా భారీ వర్షాలు కురియడంతో చెరువులకు జలకళ సంతరించుకుంది. ఇప్పటికే చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండుకున్నాయి. అలాగే సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారు జామువరకు ఎడతెరిపి లేని భారీ వర్షంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. మండలంలో ఎటు చూసిన వరద ప్రవాహం కనిపిస్తుంది. సమీపంలోని పాఖాల వట్టె వాగు ఉధృతి క్రమేనా పెరుగుతుంది. కాగా ముగ్ధుంపురం ఊరచెరువు మత్తడితో పరవల్లు తొక్కుతుంది. దీంతో నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి పాతముగ్ధుంపురం, కాచిగూడ సమీపంలో లోలెవల్ పై నుండి వరద ప్రవహిస్తుంది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారు అప్రమత్తమయ్యారు. పొద్దంతా వర్షం లేకున్నా వరద పెరగడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి రాత్రి వర్షం క్రమేనా మొదలవడంతో బుదవారం వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోనున్నాయి. అలాగే కోపాకుల చెరువు మత్తడి ఉధృతంగా ప్రవహిస్తుంది. కాగా నెక్కొండ, గూడూరు ప్రధాన రహదారిపై వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎటు చూసినా జలాశయాలు, ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పొద్దంతా వర్షం కాస్తా కురిసినప్పటికి మళ్లీ రాత్రి మొదలు కావడంతో వరద ముందపు పొంచి ఉందంటున్నారు. కాగా భారీ వర్షాలతో పంటలకు కొంత నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొంటున్నారు.

## ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పాలాభిషేకం

*చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*



మండలంలోని లింగగిరి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జల్లి నుండి లింగగిరి మీదుగా గూడూరు- నెక్కొండ రోడ్డును కలుపుతూ చేపట్టిన డబల్ రోడ్డు నిర్మాణం ఇందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాదారపు కిరణ్కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ డబుల్ రోడ్డు నిర్మాణంతో ఎన్నో ఏండ్ల గ్రామస్తుల కళ నెరవేరిందన్నారు. ఇందుకు తమతో పాటు ఈ మార్గంలోని ప్రజలు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,నాయకులు మాదారపు చంద్రయ్య, మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, బూడిద వెంకటేశ్వర్లు, సోమయ్య, చీకటి పెద్ద రాజు, సప్పిడి సాగర్, తాడెం భ్రాకర్,బూరుగు సుధాకర్, యాకాంతం, సప్పిడి నరేష్, కుక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

*చెన్నారావుపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఇటీవలే ఊరుగొండ కుమారస్వామి, సింగరబోయిన రమలు అనారోగ్యానికి గురికాగ ఆర్థిక ఇబ్బందులతో దరఖాస్తు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరి అయిన చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర అశోక్, మురహరి శంకర్, మొగులోజు దామోదర్, ఊరుగొండ వెంకన్న, మిల్కూరి దామోదర్రెడ్డి తదితరులు ఉన్నారు. బాదితుడు కంది రాజిరెడ్డి, అరకాల ఆనందంలకు మంజూరి అయిన చెక్కును బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కోరె కుమారస్వామిలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుగులోతు ఈర్యనాయక్, బొంత శ్రీను, మెంతుల రమేష్, తోట రాము, కందిక ప్రవీణ్కుమార్, భద్రయ్య, కంది కట్టారెడ్డి, తోట శ్రీను, ఆనందం, సిద్ధ క్రాంతి తదితరులు ఉన్నారు.




## అత్యవసర సమయంలో శస్త్ర చికిత్స విజయవంతం

### -ఇన్ఫెక్షన్ సోకి ఇబ్బందులతో ఐకాన్ ఆసుపత్రికి

*నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*



నర్సంపేట మండలములోని మత్తోజీపేట గ్రామానికి బత్తుల నవీన్ కు అర్ష మొలలు కాగా ములుగులో ఉన్న ఓ వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకుంటారు. ఆ చికిత్స విఫలం కావడం మూలంగా మలద్వారం చుట్టు పక్కల మరియు వరిబీజాలు ఇన్ఫెక్షన్ సోకి వాపు రావడం అది కాస్త కుడి వైపు పొట్ట కండరాల వరకు సోకి ప్రాణ పాయ స్థితికి చేరాడు. పరిస్థితి ని గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ లోని ఆసుపత్రులకి తరలించగా భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పగా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ఐకాన్ ఆసుపత్రి ని అశ్రయించారు.రోగి పరిస్థితిని గమనించిన ఆసుపత్రి వైద్యులు, శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రాజు తగు పరీక్షలు చేసి అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయాలనీ గమనించి మత్తు వైద్యులు శశిధర్ రెడ్డి సహకారం తో శస్త్ర చికిత్స చేసి రోగిని కాపాడుతారు. సుమారు 15రోజుల వరుస చికిత్స మరియు అబ్సర్వేషన్ అనంతరం రోగిని నేడు ఆరోగ్యకర పరిస్థితి లో డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా రోగి బంధువులు వైద్యులు రాజు మరియు శశిధర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనుభవం కలిగిన వైద్యుల దగ్గర చికిత్స తీసుకొని ఆరోగ్యాంగా ఉండాలని వైద్యులు రాజు అన్నారు. ఈ శస్త్ర చికిత్స లో శివ, బాబు రావు, సంతోష్ పాల్గొన్నారు. చీ

## పల్లెరాములుకు స్టార్ ఆప్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారం

*నర్సంపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త*

నర్సంపేట,:వరంగల్ జిల్లా నర్సంపేట మండలానికి చెందిన పల్లెరాములును స్టార్ ఆప్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారం వరించింది.సోషల్ మీడియా వేదికగ మూడు వేలకు పైగ షార్ట్ ఫిల్మ్ నిర్మించి తెలంగాణలోని పల్లేల జీవిత విదానాలు, యాస బాషలతో ప్రజలను చైతన్య పరుస్తున్నారు.వీటిని గుర్తించిన జాతీయ స్థాయి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్విస్ వారు ఆదివారం హైదారాబాద్ రవింద్రభారతిలో పల్లె రాములుకు స్టార్ ఆప్ తెలంగాణ జాతీయస్థాయి పురస్కారాన్ని అందచేశారు.ఇందులో బాగంగ పల్లె రాములుకు జాతీయ పురస్కారాన్ని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్విస్ జాతీయ అద్యక్షుడు కొంపెల్లి సత్యనారాయణతో పాటు స్వర్ణగిరి దేవాలయ అదినేత మనేపల్లి రామారావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.సామాజిక స్ఫృహను కల్పించే విదంగ లఘుచిత్రాలను చేస్తున్నందుకు గాను ఈ అవార్డును అందచేస్తున్నట్టు అద్యక్షులు కొంపెల్లి సత్యనారాణ తెలియజేశారు.తనకు జాతీయ స్థాయి స్టార్ ఆప్ తెలంగాణ పురస్కారాన్ని అందచేసినందుకుగాను పల్లే రాములు హ్యూమన్ రైట్స్ నిర్వాహకులకు దన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లెరాములు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామీణ హితివృత్తాలు,జీవన విధానం,రైతులు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సినిమాలు తీసే ఆలోచనలు ఉన్నట్లు ప్రకటించారు.



# భారీ వర్ష సూచన.. ప్రజలు సురక్షితంగా ఉండాలి

- అత్యవసరం ఐతేనే బయటకు రావాలి
- క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వచ్చే మూడు రోజులు వాతావరణశాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్




రిజ్వాన్ బాషా తెలిపారు.వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారా గ్రామస్థాయి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూచేసి పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలను అన్నిశాఖల అధికారులు తు.చా. తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు.గ్రామస్థాయి




నుండి జిల్లాస్థాయి వరకు ప్రతీశాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు.కాజ్‌వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటెన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కరెంట్ స్తంభాలవద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు.శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.అన్ని సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులపట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు.పొంగి పొర్లే వాగులవద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాలవల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబలకుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీశాఖ అధికారులు తమ పరిధిలోగల సిబ్బందితో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు.టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు.మున్సిపల్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేసి ప్రజలకు కంట్రోల్ నెంబర్‌ని తెలియపరచలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే



స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.భారీవర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడంవంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలని, అదేవిధంగా జనగామ మున్సిపాలిటీలోని 8317633822 (శేఖర్), 9182620979(గోపయ్య) నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయాలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపట్ల శ్రద్ధవహించాలి

*జనగామ టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు దూరంగ వుండాలని, అదేవిధంగా సైబర్ మోసాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి సూచించారు. జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీజేటీ ఇంజనీరింగ్ కాలేజీలో మాదకద్రవ్యాలు, బెట్టింగ్ గేమ్స్, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, హ్యూమన్‌ట్రాఫికింగ్ తదితర వాటిపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ



యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీటీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేయాలని అవగాహన కల్పించారు. అనంతరం పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతీఒక్కరిని ఆలోచింప చేశాయి. అలాగే విద్యార్థులతో గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవులు, కళాశాల డైరెక్టర్ విజయ్‌పాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్, కళాబృందం ఇన్‌చార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు,హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుల్ పూల్‌సింగ్, హోమ్ గార్డ్స్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజు, చిరంజీవి, హైస్కూల్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

- రోడ్డుపై నాటువేసి నిరసన తెలిపిన సీపీఎం నాయకులు

*బచ్చన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

సంవత్సరాల తరబడి గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు సుంచ విజేందర్ అన్నారు. మంగళవారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ నుండి కొడవటూరు కమాన్ వరకు గుంతలమయమైన రోడ్డుపై నాట్లువేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచ విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బచ్చన్నపేట మండలకేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ



జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డుపట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఈ రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్దపెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాల్లో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. నిన్నటి రోజున వడ్లలోడుతో వెళుతున్న భారీవాహనం నడిరోడ్డుపై బోల్తా పడిందన్నారు. అలాగే అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి గుంతల లోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని, వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులను కాపాడాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల నాయకులు రామగళ్ల అశోక్, సమ్మయ్య, మురళి, శోభ, సుధాకర్, మైబెల్లి భాస్కర్, కిష్టయ్య, వారి, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# నాణ్యమైన ఆహార వస్తువులనే స్వీకరించాలి

- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి
- బీసీ సంక్షేమశాఖ జేడీ ఎం.చంద్రశేఖర్



*జనగామ టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

నాణ్యమైన ఆహార వస్తువులను స్వీకరించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ)ఎం.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదు నుండి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ జనగామ జిల్లాలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు.జనగామ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు బీసీ బాలికలవసతి గృహం, బీసీ బాలుర కళాశాల వసతి గృహం, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న ఆహార సామాగ్రి నాణ్యతను స్వయంగా పరిశీలించారు.మెనూ ప్రకారంగా భోజనంవండి విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు తెలియజేశారు.వసతి గృహాల పరిసరాలను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. చక్కగా చదువుకోవాలని, క్రమశిక్షణగా మెలగాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్ ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

*జనగామ టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త :*



విద్యార్థులు వారి ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు నులిపురుగుల మాత్రలను వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు తెలిపారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో 200మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ గోలీలు (ఆల్బెండజోల్) పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరూ నులిపురుగుల మాత్రలను వేసుకోవాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులను కోరారు. నులిపురుగులవల్ల అనేక రకాలైనటువంటి బుగ్గతలు ఏర్పడి రక్తహీనత ఏర్పడి అనేక రకాల ఇబ్బందులు ఏర్పడతాయని వారు తెలిపారు. విద్యతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని విద్యార్థుల ఆరోగ్యమే ఈ దేశ సౌభాగ్యమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు బి.జయరాం, రాములు, రాజయ్య, ఉపేందర్, శత్రు, సారయ్య, స్వరూప, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*రఘునాథపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

రఘునాథపల్లిలోని వెల్లినుంచి వచ్చే పెద్దవాగు అక్షయ హోటల్ సమీపంలోని రైల్వేట్రాక్ చిన్న బ్రిడ్జివద్దగల పెద్దవాగులో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం... నలభై నుంచి నలభైఐదు సంవత్సరాల వయసు కలిగి ఫ్రెంచ్ గడ్డంతో బక్కపలుచని వ్యక్తి సిమెంట్ కలర్ నిండుచొక్కాపై ఆకుపచ్చని తీగల డిజైన్ గల బెల్లం రంగు కలర్ నారింజరంగు గళ్ల పాయింట్‌తో ఉన్నాడని, సదరు వ్యక్తి మృతదేహం ముస్లింగా ఉన్నట్లు ఉన్నదని, రాత్రి పడిన భారీ వర్షానికి వాగులోపడి చనిపోయి కొట్టుకొని వచ్చినట్లు ఉన్నదని, చుట్టుపక్కల వారు చూసి గుర్తించలేదని చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ డి.నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అభివృద్ధి పథంలో భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి

*భువనగిరి, ఆగస్టు 12 ప్రభాతవాజ్జిల్లా ఏరియా*

ఆసుపత్రిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి, అక్కడి సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను సమీక్షి ంచారు. భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి త్వరలోనే మెడికల్ కాలేజీగా అభివృద్ధి చెందేలా చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.సందర్శన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య సిబ్బందితో సమావేశమై, పనుల్లో నాణ్యత, పారదర్శకతపై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. "పనుల్లో అలసత్వం, నాణ్యత లోపం ఉంటే సహించేది ప్రసక్తే లేదన్నారు .అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు .ప్రైవేట్ వ్యక్తులు ఏరియా ఆసుపత్రి వద్దకు వచ్చే రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు."ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే వారికి భరోసా కల్పించడం వైద్యుల బాధ్యత. ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఇప్పటికే జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్య సేవలు



అందుబాటులో ఉన్నాయని, ముఖ్యమైన కొన్ని పరికరాలను త్వరలోనే అందుబాటులోకి తేవనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గతంలో రోగులను హైదరాబాద్ లేదా ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాల్సి న పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు సాధారణ ప్రసవాలు సహా అనేక వైద్య సేవలు స్థానికంగానే అందుతున్నాయని పేర్కొన్నారు.సందర్శన అనంతరం ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై, ప్రస్తుత అవసరాలు, భవిష్యత్ ప్రణాళికలను సమీక్షి ంచారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా కేంద్ర ఆసుపత్రి అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు.

## బీసీ రిజర్వేషన్ లపై కాంగ్రెస్ మోసం



*బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిట్టల అశోక్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా అమలు చేయవలసిందేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోవడం బిజెపి ద్వంద వైఖరికి నిదర్శనం అని అన్నారు. రిజర్వేషన్ల కొరకు ఇంతకైనా తెగిస్తామని ప్రగల్బాలు పలికిన పలికిన కాంగ్రెస్ ఢిల్లీలో ధర్నాతో సరిపెట్టుకుందని అన్నారు. ఢిల్లీ ధర్నాలో బీసీ రిజర్వేషన్ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడంతో ఎంతవరకు సమంజసమని అన్నారు. బిసి రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ బిజెపిలో దొంగనాటకాలు ఆడుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం శాతం చట్టబద్ధత కూడిన రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమృతం కుమార్, గుంటుపల్లి లక్షీ ్మనారాయణ, దేవరుప్పల పృథ్వీరాజ్, బోయిన కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాలరాజు తదితరులు ఉన్నారు.

## స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

*బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

స్కాలర్ షిప్ బకాయిలనుచీ ప్రభుత్వం వెంటనే విడుదల చేయ "ాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు వంశీ గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పట్ల ప్రభుత్వం నిరక్ష ్యల్ల వహిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు సమీపిస్తున్న నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్ షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో పెండింగ్ బకాయిల కోసం కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను పీడించే డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

*వలిగొండ ఆగస్టు 12 ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను మండల కేంద్రంలోని అభయ హాస్పిటల్ యజమాని సుంకోజు చంద్రమౌళి మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అందివ్వగా మంగళవారం క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇటువంటి దాతల సహకారం ప్రభుత్వ విద్యా రంగానికి ఎంతైనా అవసరమని, దీనివల్ల పేద, మద్య తరగతి విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకుని భవిష్యత్తులో గొప్ప క్రీడా కారులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని ,విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన దాతను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి గందమల్ల స్వామి రాజ్, ఉపాధ్యాయులు పోలెపాక నాగేందర్, సైదారెడ్డి, గోపి, శ్రీనివాస్, శివాజీ, మల్లేశం, నవీన్ కుమార్, గులాం జిలానీ, లింగయ్య, స్వామి, వేంకటేశం, వేంకటేశ్వర్లు, విజయ నిర్మల, లక్షి ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపులలో ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తు చేయాలి

*రామన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త*

మండలంలోని మునిపంపుల గ్రామంలో అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న గుంతల రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేసి సమస్య పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు, ప్రజలతో కలిసి ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల మూలంగా గ్రామంలో రోడ్లు ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలుగా మారి వర్షం నీటితో చెరువును తలపిస్తుందన్నారు. రోడ్డు మొత్తం బురదమయంగా తయారై చిత్తడి చిత్తడిగా మారి కనీసం నడవలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీకి చెందిన డ్రైనేజీపై రోడ్డు కుంగడం మూలంగా పెద్ద రంధ్రం రోడ్డు మధ్యలో పడడంతో ద్విచక్ర వాహనాలతో ప్రమాదాలు జరుగుతున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖా కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,



నాయకులు గంటెపాక శివకుమార్, బూడిద బిక్షం, తొలుపునూరి చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, ఎండి మైనోద్దీన్, గునుగుంట్ల సత్యనారాయణ, జంపాల ఉమాపతి పులిపలుపుల నాగార్జున, మేడి భాషయ్య, కుక్కడపు స్వామి,జోగుల సాయికుమార్, పొన్న ఉప్పలయ్య,బత్తిని సందీప్, బొడ్డుపల్లి సంధ్య, ఖమ్మంపాటి ఉప్పలయ్య, శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్, ఆకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం:

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 12 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మొరిపిరాల గ్రామంలో ముప్పిడి లక్ష ్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దసాని లక్షీ ్మనారాయణ, మాజీ సర్పంచులు బద్దం వెంకటరెడ్డి, పంజాల స్వామి నాయకులు ముప్పిడి రాజయ్య, ముప్పిడి స్వామి, ముప్పిడి రవి, ముప్పిడి మహేష్ గంగారం సాయి, ముప్పిడి సాయి, ముప్పిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 12 ప్రభాతవార్త:*

సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం లాంటిదని తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మండల కేంద్రంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కన్నవేణి దిలీప్ కు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.22500 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఘర్షకోట శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.



## కొండమడుగు పి హెచ్ సి సందర్శించిన కేంద్ర వైద్య బృందం

*బీబీనగర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డాక్టర్ స్వదేశ్ ప్రసాద్, ఫైజల్ ఢిల్లీ బృందం మంగళవారం సందర్శించారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని, రికార్డులను పరిశీలించారు.మహాదేవపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు.రాష్ట్ర కార్యక్రమ నిర్వాణ అధికారి డాక్టర్ జోష్ణ, డేవిడ్, జిల్లా ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కె. రామకృష్ణ, వైద్యాధికారి జి.ఆర్. శ్రవణ్ కుమార్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ మనిషా లతోపాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# మూడు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్..

**-జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
వాతావరణ శాఖ సూచన మేరకురానన్ను మూడు రోజులు జిల్లాలకు రెడ్ అలెర్ట్ ఉన్నందున జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలో రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంపై అత్యవసరంగా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయతి రాజ్, విద్యుత్తు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అత్యవసర సేవల దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అత్యవసర సేవలకు కార్యదర్శి స్థాయి నుండి జిల్లా అధికారులు వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24/7 పనిచేసే కంట్రోల్ రూము నంబర్ 9030632608కు కానీ పోలీస్ కంట్రోల్ రూము నంబర్ 100కు కాల్ చేయాలని ఆయన సూచించారు. పశువులను ఆరుబయట మేతకు వదలకుండా ఇంటి పట్టునే వరద చేరని ప్రాంతాల్లో సురక్షితంగా ఉంచాలని సూచించారు. టైం టు టైం సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆయన ఆదే శించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీల్లేదని అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని క్షేత్ర స్థాయిలో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శి నుండి జిల్లా స్థాయి అధికారి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తన అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని స్పష్టం చేశారు. చెరువుల సామర్థ్యాలను పరిశీలించి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారు లను ఆదేశించారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ఏ సమయంలో కుండపోత వర్షం పడుతుందో తెలీదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాలర్లు చేపల వేటకు



వెళ్ళొద్దని తెలిపారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ శ్రీదేవి, అగ్నిమాపక అధికారి సతీష్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, మత్య శాఖ అధికారి విజయకుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్ నాయక్, ఇరిగేషన్ ఈఈలు, వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

**-ఎయిడ్స్ కలిగిన వ్యక్తుల పట్ల చిన్నచూపు తగదు**
**-ప్రోగ్రామ్ అధికారిణీ డాక్టర్ ఉమాదేవి**
**-ప్రభుత్వ డిగ్రీ కళశాలలో కరపత్రాల ఆవిష్కరణ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడం కోస ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రోగ్రామ్ అధికారిణీ డాక్టర్ ఉమాదేవి అన్నారు. 2030సంవత్సరానికి హెచ్ఐవి(ఎయిడ్స్) లేని దేశంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరికి హెచ్ఐది(ఎయిడ్స్) పైన అవగాహన కల్పించి హెచ్ఐవితో జీవిస్తున్న ప్రతి ఒక్కరికి ఏఆర్‌టి మందులు వాడేలా చేయడం లాంటివి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(టిజిఎస్ఏసిఎస్) వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దిశ ములుగు క్లస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాలలో 'యూత్ డే' 'ఐఈఎస్ క్యాంపెయిన్' 12వ ఆగష్టు నుండి అక్టోబర్ 12వరకు జరిగే హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాల గూర్చి ఐఈఎస్ క్యాంపెయిన్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో






ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, కళశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రుక్సాన, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కవిత, ఐసిటీసీ కౌన్సిలర్ గులగట్టు వెంకటేశ్వర్లు, దిశ డిఎండిఓ సాయి, మారి స్వచ్ఛంధ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ గోపగాని సదానందంలు పాల్గొని కరపత్రాలు, పోస్టర్లను ఆవిస్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. హెచ్ఐవి/ఎయిడ్స్ కలిగిన వ్యక్తుల పట్ల వివక్షతను, చిన్నచూపును తొలగించుట, వారిని ద్వేషించే వారి పట్ల శిక్షించుటకు 2017 హెచ్ఐవి/ఎయిడ్స్ చట్టం గురించి ప్రతి ఒక్కరికి తెలియపరుచుటం జరుగుతుందన్నారు. ఎస్‌టిఐ, హెచ్ఐవి/ఎయిడ్స్ పైన అవగాహన తెలుసుకొనుటకు 1097టోల్ ఫ్రీ నెంబర్‌పై అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికి అవగాహన కార్యక్రమాలను రెండు నెలల పాటు జరుపడం జరుగు తుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని పిఓ డాక్టర్ ఉమాదేవి తెలిపారు. కార్యక్రమంలో మారి స్వచ్ఛంధ సంస్థ కార్యకర్తలు, లింక్ వర్కర్ కార్యకర్తలు, కళశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఐహెచ్‌సీ క్యాంపెయిన్ కౌన్సిలర్ హరికృష్ణ, టెక్నీషియన్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రతమత్తంగా ఉండాలి

**-హస్టల్‌లో విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి**
**-మేడిపల్లి, దామరకుంటలో వైద్య ఆరోగ్య శిభిరాలు**

**కాటారం, ఆగష్టు 12, ప్రభాతవార్త**
జీనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, హస్టల్‌లో విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు. మంగళ వారం కాటారం మండలంలోని మేడి పల్లిలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, దామరకుంట గ్రమాంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జ్ అధికారిణీ డాక్టర్ శ్రీదేవి, మలేరియా ప్రోగ్రాం అధికారిణీ డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో జిల్లా ఎపిడమిక్‌ట ఈం వైద్య శిభిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిభిరంలో పిల్లలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.




బాలికలకు పర్సనల్ హైజిన్, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాషింగ్, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికరమైన ఆహారాన్ని భుజించా లన్నారు. పిల్లలకు శుభ్రమైన త్రాగు నీటిని అందిం చాలని, వండిన ఆహర పదార్థాలపై మూతలను పెట్టాలని అన్నారు. వర్షాకాలంలో తినేందుకు వేడి పదార్థాలు పిల్లలకు ఇవ్వా లన్నారు. వంటశాలలో ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, వాష్ రూమ్స్, శానిటేషన్ ఎల్లప్పుడూ శుభ్రపరుస్తూ ఉండాలన్నారు. శుభ్రంగా లేనట్లయితే దోమలు, ఈగలు చేరి వ్యాధులను ప్రభావితం చేస్తాయన్నారు. గ్రామంలో వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించి గ్రామంలో డ్రైడే గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బయ్యారం ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రియాంక, గంగారం ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, ఆరోగ్య విస్తరణాధికారి స్వామి, జిల్లా ఎపిడమిక్ టీం తలకోటి పరమేశ్వర్, కాపర్తి రాజు, కుమ్మరి రజిత, చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి రాకేష్, విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

# అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** అటవీ సంరక్షణలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన అటవీ సంరక్షణ చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, అటవీ, పోలీసు, ఆర్అండ్‌బి, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో అటవీ సంపద, వన్యప్రాణి సంరక్షణ, అక్రమ ఆక్రమణల నివారణ, ఎకో టూరిజం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు పునరుద్ధరణ కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వన్యప్రాణులు, అటవీ ప్రాంతాలు మన భవిష్యత్ సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్షి ్మ, ఏఎస్పి నవీన్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, పర్యాటక శాఖ అధికారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న వానలు..

**-ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు**
**-నిలిచి పోయిన రాకపోకలు**
**-నీట మునిగిన పంట పొలాలు, చేనులు**



**మహాముత్తారం, ఆగష్టు 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో వానలు దంచికొడుతున్నాయి. దీంతో అటవీ గ్రామాల్లో వరదల ఉధృతి నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. దీంతో రవాణా ఎక్కడికక్కడే స్థంభించిపోయింది. మంగళవారం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు అప్రమత్తంగా ఉంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని ఆసుపత్రి వద్ద గల కోణంపేట చెరువు అలుగుపడడంతో వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడి నిలిచిపోయాయి. అదేవిధంగా కేశవపూర్-పెగడపల్లి గ్రామాల మధ్య గల పెద్దవాగు ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించడంతో మారుమూల అటవీ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసరాల కోసం, పిండి బసనఆతలకు వచ్చే వారు పెద్దవాగు రావడంతో తిరిగి ఇంటి ముఖం పట్టారు. అటవీ గ్రామాల్లోని పంటలు కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నీట మునిగిపోయాయి. ఆసుపత్రి సమీపంలోని వాగు వద్ద ప్రమాదకరంగా వరద నీరు ప్రవహించడంతో ప్రయాణీకులు జాగ్రత్తగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రాజయ్య సూచించారు. పెద్దవాగు రోడ్డుపై ప్రయాణం చేయకుండా పంచాయతీ ట్రాలీని కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాగుకు అడ్డం పెట్టించారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తమ ఇండ్ల నుండి బయటకు రావొద్దని, వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని కావున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, చేపల వేటకోసం జాలర్లు వెళ్లవద్దని తగు సూచనలు చేశారు.

# రేజంగ్ల రాజ్ కలశయాత్రను జయప్రదం చేయాలి

**-అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు వేణుమాధవ్ యాదవ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఈ నెల 14న నిర్వహించే రేజంగ్ల రాజ్ కలశ యాత్రలో యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎల్ల వేణుమాధవ్ యాదవ్, పిసిసి రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1962లో భారత్-చైనా మధ్య లడక్‌లో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందిన 114మంది యాదవ శౌర్యయోధులను స్మరించడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ యాత్ర 2025ఏప్రిల్ 13న బిహార్ రాష్ట్రంలోని సరన్ జిల్లాలో ప్రారంభమైందన్నారు. ఈ యుద్ధం అనంతరం వీరుల సాహసాన్ని స్మరించేందుకు లడఖ్‌లోని చుషూల్ వద్ద రెజాంగ్ లా స్మారక స్థలం నిర్మించబడిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 18న భారత సైన్యం ఆహిర్(యాదవ)అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తుందన్నారు. ఆహిర్ సామాజిక వర్గం భారత దేశ సైన్యంలో అనేక యుద్ధాలలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, దేశభక్తి చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. రెజాంగ్‌లా యుద్ధం, ఇండో-పాక్ యుద్ధం, కార్గిల్ యుద్ధం, పార్లమెంటుపై ఉగ్రదాడి, అక్షర్‌ధామ్ దాడి, ఆపరేషన్ సిందూర్ వంటి ప్రతిష్ఠాత్మక సైనిక చర్యలలో ఆహిర్ జవాన్లు చూపిన బలిదానాలు దేశ సైనిక చరిత్రలో గొప్ప స్థానం పొందాయన్నారు. భారత సైన్యంలో ప్రతి సామాజిక వర్గానికి సమాన గౌరవం లభించాలన్న తపనతో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో గత 30సంవత్సరాలుగా ఆహిర్ రెజిమెంట్ పునఃస్థాపనకై డిమాండ్ కొనసాగుతుందన్నారు. ఇది భారత సైన్యంలో సమానత్వం, ప్రతిభకు గౌరవం, సేవల అభినందనకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. రేజంగ్ల రాజ్ కలశ యాత్రలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటున్నందున జిల్లాలోని యాదవ కులస్తులందరు పాల్గొని ఆహిర్ రెజిమెంట్ స్థాపనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ యాదవ్, ఎల్ల రమేష్‌యాదవ్, స్వర్ణలతయాదవ్, సంద మహేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, ఐలయ్యయాదవ్, వెంకన్న యాదవ్, తుప్పతూరి యాకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:**



అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.రవిరాథోడ్ ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి ఇంటెన్సిఫైడ్ ఐసి క్యాంపెయిన్ అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ హెచ్ఐవి అండ్ ఎయిడ్స్, ఇంజక్షన్ యూత్ డే డిస్ట్రిక్ట్ స్టేటస్ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సామాజిక బాధ్యత, సృజనాత్మకత, ఆరోగ్యకర జీవనశైలి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం యువజన దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ సంవత్సరం థీమ్ పర్యావరణ పరిరక్షణలో యువత పాత్రగా నిర్ణయించ బడిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన శిబిరాలు, క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నివారణ, ఆరోగ్య సంరక్షణలో యువత చురుకుగా ముందుకు రావాలన్నారు. విద్యార్థులందరికి హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. యువసంఘాలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, కె.వి రాజు, రమేష్, వినోద్‌కుమార్, సాంబశివరావు, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనీస వేతనాల జీవో విడుదల చేయాలి

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:**



కనీస వేతనాలను సవరిస్తూ గతంలో విడుదల చేసిన ఐదు జీవోలకు యాదాతదంగా గెజిట్ విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సంబంధిత వినతిపత్రాన్ని కార్మికశాఖ కార్యక్రమంలో అధికారి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేండ్లలో నాలుగు సార్లు కనీస వేతన సలహా మండలి చేసిన సూచనలను బిఆర్ఎస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసి కార్మికుల శ్రమను దోచుకున్నారన్నారు. కార్మికవర్గాల ఉద్యమాల ఫలితంగా 2021లో ఐదు షెడ్యూల్ ఎంప్లాయింట్‌లకు జీవోలు విడుదల చేసి యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి గెజిట్ విడుదల చేయకపోవడం వలన కార్మికులు వేలకోట్ల రూపాయలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడి మిల్లులు, క్వారీలు, పెట్రోల్ బంకులు తదితర 73షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, వాసం దుర్గారావు, గుండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**చిన్నగూడూరు,ఆగస్టు12,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో గౌడకులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గౌడసంఘం నాయకులు కోరారు. మంగళవారం మండలకేంద్రంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణను రాష్ట్ర పెద్దలు వస్తున్నందున గౌడ కులస్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి కమలాకర్, గునిగంటి మోహన్, సుదగాని నగేష్, మండ విక్రమ్, గండి వీరేందర్, నలమాస సాయి, బండి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

రాబోయే మూడు రోజుల్లో వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నదని కాలినడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావోద్దన్నారు. వరదల్లో చిక్కుకొని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు.

## నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్

**చిన్నగూడూరు,ఆగస్టు12,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని విస్సంపల్లి గ్రామంలో మంగళవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వ హించారు. మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్, మరిపెడ సర్కిల్‌లోని ఎస్సైలు మొత్తంగా 32మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్డన్‌సెర్చ్‌లో 2క్వింటాళ్ల నల్లబెల్లం, 50కేజీల పట్టిక, 40లీటర్ల నాటుసారాయి, 40వేల విలువైన లిక్కర్, 42ద్విచక్ర వాహనాలు, సరైన పత్రాలు లేని 5ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి, మద్యపానం, ఐడి లిక్కర్, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. సీసీటీవిల ప్రాముఖ్యతను వివరించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్రస్థాయి పోటీలకు పర్వతగిరి విద్యార్థులు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బి.బిందు, బి.గణేష్‌లు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికై నందున వారిని అభినందించారు. ఈ నెల 16నుండి 18వరకు ఆదిలా బాద్‌లో జరిగే సీనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు నట్టే రవి, పెరు మయ్య, రవికుమార్, ఉమారాణి, కృష్ణ, ప్రభాకర్, నాగవర్ధన్, పి.డి అవారి శ్రీనివాస్‌లు అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు12,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు అన్నా రు. మంగళవారం మున్సిపాలిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 36వార్డుల్లో శానిటేషన్ నిర్వహిస్తున్నామని డెంగ్యూ కేసులు ఇంటి వద్ద ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మురికి గుంటలు ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయిస్తున్నామని, తడి,పొడి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు పంపిస్తున్నామని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి తమవంతు కృషిచేస్తున్నామన్నారు. డిప్యూటి డియంహెచ్‌వో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ టిమోఫాస్, ఫాగింగ్ మిషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపాలిటి, ఆరోగ్యశాఖలు సమన్వయంతో సీజనల్ వ్యాధులను అరికడదామని అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల నుండి తమను తాము కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, డిఈ ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక

**చిన్నగూడూరు,ఆగస్టు12,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు గౌడ యువజన సంఘం కమిటీని జిల్లా గౌరవ అధ్యక్షులు నలమాస సాయి, జిల్లా అధ్యక్షులు బండి దీపక్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గౌడ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా చిన్నగూడూరు మండలానికి చెందిన గాడిపెల్లి అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీలో గౌరవ అధ్యక్షులుగా గునిగంటి మహేష్, మండల అధ్యక్షులుగా లగ్గల సాయి, ప్రధాన కార్యదర్శిగా గాడిపెల్లి లోకేష్, ఉపాధ్యక్షులుగా పొన్నం వెంకటేష్, కోల బాబు, కార్యదర్శిగా గంధసిరి ఉపేందర్‌గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకట్, రాజేష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ రూరల్ ఎస్సై రవికిరణ్ తన సిబ్బందితో మంగళవారం జమాండ్లపల్లి శివారులో తాళ్లచెరువు కట్ట వద్ద ముగ్గురు వ్యక్తులు నడివాడకు చెందిన బత్తుల సాగర్, చంద్రుతండాకు చెందిన బానోత్ సునీల్, జమాండ్లపల్లికి చెందిన జుజ్జూరి రఘులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేయగా 300గ్రాముల గంజాయి, 3సెల్‌ఫోన్‌లు, ఒక స్కూటీ, గాంజా తాగడానికి వాడే బాటిల్‌ను సీజ్‌చేసి వారికి గంజాయి విక్రయించిన బండి శ్రావణ్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వి.దీపిక తెలిపారు.

# లంబాడీల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

◆ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

తొర్రూరు ఆగస్టు 12 ప్రభాతవార్త:

గిరిజన లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని 5వ వార్డు బంజారా నగర్ (దుబ్బ తండ) లో సోమవారం రాత్రి తీజ్ పండుగ వేడుకలను తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన సంప్రదాయం, భక్తి భావం, క్రమశిక్షణతో పాటు అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయాన్ని కనిపెట్టి ఆహారాన్ని పండించిన లంబాడ బంజారాలు జరుపుకునే అతి ముఖ్యమైన పండగ తీజ్ అని అన్నారు. గోర్ బంజారా సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా జరిపి జాతి ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, తొర్రూరు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపిటిసి ధరావత్ జమున సోమన్న, 5వ వార్డు అధ్యక్షుడు ధరావత్ దేవేందర్, నాయకులు భూక్య హేమంత్, ధరావత్ నెహ్రు, నగేష్, ప్రతాప్, భూక్య గణేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 12 :



మండల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన కమిటీని మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బండి దీపక్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. యువజన సంఘం మండల అధ్యక్షులుగా మద్దెల సుధాకర్ గౌడ్ ఉపాధ్యక్షులు బుర్ర సందీప్, గాడి పెల్లి రాజు, ప్రధాన కార్యదర్శి జనగం సందీప్ గౌడ్, కోశాధికారి బైరు వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం రాజేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ లను ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా నాయకులు గునికంటి కమలాకర్ గౌడ్, గడ్డం వీరేందర్ గౌడ్, వీరన్న గౌడ్, చిర్రా యాకాంతం గౌడ్, మండ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ వేడుకలు

తొర్రూరు ఆగస్టు 12 ప్రభాత వార్త:



గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలు

సోమవారం రాత్రి మండల వ్యాప్తంగా గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు దుబ్బ తండాలో, మండలంలోని అమర్ సింగ్ తో పాటు వివిధ తండాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. 9 రోజుల పాటు పూజలు చేసి పెంచిన మొలకల బుట్టలను స్థానిక ఆలయాల్లో ఉంచి పూజలు చేశారు. అనంతరం పెళ్లికాని యువతులు, చిన్నారులు మొలకల బుట్టలను ఎత్తుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గోధుమ బుట్టలను ఒకచోట ఉంచి పూజలు నిర్వహించారు. చివరగా తీజ్ బుట్టలను సమీప జలాశయాల్లో వదిలారు. ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, లయన్స్ క్లబ్ సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్ శారద, అమర్ సింగ్ తండా మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్, స్థానికులు జగదీష్, జయపాల్, విశ్వనాథ్, బాలాజీ, ఉమేష్, సతీష్, శ్రీనివాస్, సుధీర్, దినేష్, గణేష్, శోభన్, బీమా నాయక్, సుధాకర్, దేవేందర్, చందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరుతుంది

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 12:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలు ఒక్క రేషన్ కార్డు కూడా నోచుకోలేదన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని రేషన్ కార్డు ఇవ్వడం కాదు త్వరలో బియ్యం కూడా లబ్ధిదారులకు అందజేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలేరు శివాజీ, మాజీ ఎంపిటిసి కదిరే జగన్, మండల నాయకులు ఏర్పుల నరసింహం, పిట్టల నరేష్, సుధాకర్ రెడ్డి, గుర్రం శివ, వీరేశం, గంగాధర్, పెద్దతండ నాయకులు బానోత్ వీరన్న, బాలు, డీలర్ మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ రమేష్ బాబు

నర్సింహులపేట.. ఆగస్టు 12.. ప్రభాతవార్త:

రాబోయే 72 గంటల్లో భారీ వర్షం పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ రమేష్ బాబు ప్రజలకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అత్యవసర పరిస్థితులు తప్ప ఎక్కడికి వెళ్లకూడదని విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని జిల్లా అధికారుల సూచనల మేరకు గ్రామాల్లో ఎప్పటికప్పుడు వర్ష ప్రభావ పరిస్థితిని తెలుసుకునేందుకు సిబ్బందిని సిద్ధంగా ఉంచామని ఎవరైనా ఎలాంటి అవసరం ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

## యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

◆వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట-ప్రభాత వార్త:

రైతుల అమాయకత్వన్ని ఆసరా తీసుకొని యూరియాని బ్లాక్ మార్కెట్ కు తరలించి యూరియా కొంటె తప్పనిసరిగా పురుగు మందులు కొనాలని ఎవరైనా ఆంక్షలు విధిస్తే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతుల పంటల సాగు విస్తారం మేరకు రైతులకు యూరియా కొరత లేకుండా సొసైటీ ఆగ్రోస్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియాను అందజేయడం జరుగుతుందని రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని ఆయన అన్నారు.

## గౌడ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఉపేందర్ ఎంపిక

నరసింహుల పేట-ఆగస్టు 12 ప్రభాతవార్త:



నరసింహుల పేట మండల గౌడ యువజన సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు అధ్యక్షునిగా డి ఉపేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బి అర్జున్ గౌడ్ ఉపాధ్యక్షులుగా మెరుగు సురేష్ బత్తిని సతీష్ కార్యదర్శి జక్కి యాగ సాయి కోల యాకయ్య కోశాధికారిగా చల మల్ల భాస్కర్ గౌరవ అధ్యక్షులుగా దోమల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉపేందర్ మాట్లాడుతూ తన ఎంపిక కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గౌడ యువజన సంఘం సమస్యలు పరిష్కార సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## పొంగిన ఆఖేరు వాగు

◆ఆనందంలో అన్నదాతలు

నర్సింహులపేట-ప్రభాత వార్త:



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నర్సింహుల పేట మండలంలోని కౌసల్యదేవి పెల్లి గ్రామంలో ఆఖేరువాగు వరద ప్రభావంతో ఉప్పొంగి అలుగు పోయడంతో ఆకేరు వాగు ప్రాంతంలో పంటలు సాగు చేసే అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆకేరు వాగు అలుగు పోయడంతో తమ సాగు చేసిన పంటలన్నీ పండుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి

నర్సింహులపేట- ప్రభాతవార్త:



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హెల్త్ సూపర్వైజర్ బీమా నాయక్ తండవాసులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పిచ్చిరాం తండాలో మండల వైద్య అధికారి కవిత సూచిక మేరకు తండలో హెల్త్ క్యాంపు నిర్వహించి సుమారు 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో దోమలు ఈగలు వలన అనేక వ్యాధులు చూపించే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి అన్వేష్ ప్రసన్నకుమారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో అడ్డుకోలేరు

-భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావఝ్జుల సూర్య ప్రకాష్

నర్సింహులపేట, ఆగస్టు12.. ప్రభాత వార్త

అక్రమ అరెస్టులు గృహ నిర్బంధాలతో పెద్దమ్మ తల్లి మందిర నిర్మాణాన్ని అడ్డుకోలేరని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావఝ్జుల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని సెక్యులరిజం పేరుతో ముస్లింల మెప్పు కొరకు హిందూ మందిరాలను ధ్వంసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారుజాము నుండే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు కొనసాగాయని అన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీ పెద్దమ్మ మందిరం దగ్గర కుంకుమార్చన నిర్వహించాలని చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారని ప్రతి ఒక్కరిని అరెస్టు చేశారని అన్నారు రాబోయే రోజుల్లో రెట్టింపు స్థాయిలో ముందుకు వెళ్లి మందిరాన్ని నిర్మించి తీరుతామని స్పష్టం చేశారు. హిందూ సమాజాన్ని తొక్కి పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.

## మండలంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలి

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త*

భారీ వర్షాల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా (ఇంచార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశాల మేరకు మంగళవారం తాసిల్దార్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారని అన్నారు.మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారని అన్నారు. మండల స్థాయి అధికారులు తమ,తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.




## 9279 మందికి ఆల్బెండజోల్ టాబ్లెట్లు

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 9279 మంది పిల్లలకు నులిపురుగు నివారణ టాబ్లెట్లు (ఆల్బెండజోల్) పంపిణీ చేసి 85 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు ఆయా పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబులు తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో ఈ కార్యక్రమాన్ని ఈనెల 11న మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా ఆ రోజు అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలలో గల 86 అంగన్వాడీ కేంద్రాలు, 76 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 2 జూనియర్ కళాశాలలకు చెందిన బాలబాలికలకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పిహెచ్‌సి పరిధిలో 9857 మందికి పంపిణీ లక్ష్యం కాగా అందులో 8378 మందికి మాత్రలు అందజేసి 85 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలో 1095 మందికి మాత్రల పంపిణీ లక్ష్యం కాగా 901 మంది పిల్లలకు ఆల్బెండజోల్ అందజేసి 82 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, పిహెచ్‌సి పరిధిలోని గ్రామాలలో గల 39 అంగన్వాడీ కేంద్రాలు, 27 పాఠశాలల్లో పిల్లలకు వీటిని అందజేయడం జరిగిందని తెలిపారు. కాగా టార్గెట్‌లో మిగిలిపోయిన పిల్లలకు ఈనెల 18న నిర్వహించే మాపప్‌డే నాడు మాత్రలు అందజేయనున్నట్లు వైద్యాధికారులు యమున, రాంబాబు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సై రాజ్ కుమార్ ను కలిసిన మాజీ ఉప సర్పంచ్ సురేష్ నాయక్

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాత ప్రభాత వార్త*



నూతనంగా భాద్యతలు చేపట్టిన యంగ్ అండ్ డైనమిక్ జెంటిల్మెన్ ఎస్సై రాజ్ కుమార్ ను తాటివారి వేంపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్తగూడ మండల ఉప సర్పంచ్ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుగులోతు సురేష్ నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## గూడూరులో బిఆర్ఎస్ రాస్తారోకో

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*



రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో ఆందోళన చేపట్టారు. ఈమేరకు స్థానిక పిఎసిఎస్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తోరోకో నిర్వహించారు. ఈ సీజన్‌లో రాష్ట్రంలో రైతులందరికీ సరిపడా యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సురేందర్, వెంకన్న, కటార్‌సింగ్, రహీంపాషా, స్టాలిన్, రమేష్ పాల్గొన్నారు.

## పెరిగిన పాకాలవాగు ఉధృతి

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలో ప్రవహిస్తున్న పాకాలవాగు ఉధృతి మంగళవారం సాయంత్రం కొంతమేరకు పెరిగింది. మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురియగా 5 సెంమీ వర్షపాతం నమోదైంది. పలుచోట్ల మంగళవారం కూడా భారీ వర్షపాతం నమోదు కాగా చెరువులు అలుగులు పోయడంతో వాగు ప్రవాహ ఉధృతి క్రమంగా పెరిగింది. దీంతో మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో గూడూరు వద్ద పాకాలవాగు వంతెనపై నుండి కొద్దిసేపు ప్రవహించింది. దీంతో రాకపోకలకు ఆ సమయంలో అంతరాయం ఏర్పడగా విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే వాగు వద్దకు చేరుకొని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రవాహ ఉధృతి తగ్గి వాహనాల రాకపోకలు యదావిధిగా కొనసాగాయి

## కే డి సి లో ఘనంగా జాతీయ గ్రంథపాలకుల దినోత్సవము

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 12 :స్థానిక కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో భారతీయ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డా.ఎస్. ఆర్. రంగనాథన్ 134వ జయంతి పురస్క రించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జీ. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా సంస్థలలో మరియుసమాజంలో గ్రంథాలయం మరియు గ్రంథ పాలకుని పాత్ర ఎంతో ముఖ్య మైనదని హృదయం లాంటిదని పుస్తకములతోనే సంబంధము కాకుండా వివిధ రకాల ఆధునాతన శాస్త్ర సమాచార సాంకేతిక మాధ్యమములతో కూడిన విజ్ఞాన భాండా గారముగా వర్ణించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మరియు ఆంగ్ల అధ్యాపకుడు డా.పి.దినకర్ కళాశాల గ్రంథపాలకుడు డా.ఎన్.భారత్ ను శాలువ కప్పి సత్కరించారు. గ్రంథపాలకుల దినోత్సవాన్ని పురస్కరించి గుంథపాలకుడు డా.ఎన్. భారత్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఉపయోగార్థం వివిధరకాల పోటీ పరీక్షలకు పయోగపడే 32 సెంట్రల్ సిలబస్ వారి 6 నుండి 12 వ తరగతి పుస్తకాలను కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా అందించగా పిన్సిపాల్, గ్రంథాలయ కమిటీ సభ్యులు, ఇతర అధ్యాపకులు డా. భరత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ,విద్యార్థులుపాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*పరకాల ఆగస్ట్ 12 (ప్రభాత వార్త)*



ఆర్టీసీ రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పరకాల ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం తెలంగాణ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు బంక రవీందర్, తిరుపతి రెడ్డి, శౌకత్ అలీ మాట్లాడుతూ..ఆర్టీసీలో పనిచేసి పదవి విరమణ అయినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. విశ్రాంత ఉద్యోగులకు 2017 నుంచి నూతన పే స్కేల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. 2022లో రిటైర్ అయిన ఉద్యోగులకు లీవ్ ఎన్‌క్యాష్ చెల్లించాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు జనార్ధన్ భద్రయ్య మొగిలి సంతోష్ బొంద్యాలు ఉస్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కలిసిన టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

*ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఎస్. సి , ఎస్ టి , ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని హైదరాబాద్ లోని దిల్ కుస్ గెస్ట్ హౌస్ లో కలవడం జరిగింది. ఆర్టీసీలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీల సమస్యలపై కమిషన్ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చి ఆ సమస్యలపై రివ్యూ మీటింగు కోరడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మీయొక్క సమస్యలను అతి త్వరలో రివ్యూ చేసి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం తిరుపతి (కరీంనగర్ జోనల్ కన్వీనర్), బి బి సింగ్ (సికింద్రాబాద్ రీజినల్ సెక్రెటరీ) ,సూర్య నాయక్ , నరేందర్ , భాగ్య నాయక్ , కొమురయ్య , రాజారపు ప్రసాద్ , తదితరులు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాజయ్య నాయక్ మాట్లాడుతూ , టీజీ ఆర్టీసీలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు విధి నిర్వహణలో ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.



## బాలికల ఎస్టీ గురుకుల కళాశాలలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాత వార్త*



మహబూబాబాద్ జిల్లా ఆర్ సి ఓ రత్నకుమారి ఆదేశాల మేరకు కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీలో చేరెందుకు నేటి నుండి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ కల్పన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఈసీ లో మిగిలి ఉన్న 10 సీట్ల భర్తీకి నేటి నుండి 9.08. 2025, 18 వరకు అవకాశం కలదు. కావున ఆసక్తి గల ఎస్టీ విద్యార్థినులు (09), బీసీ విద్యార్థిని (01) దరఖాస్తు చేసుకోవచ్చని సమాచారం కొరకు ఈ ఫోన్ నెంబర్లకు 9490957292, 9390228282 సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

## వర్షం ఆర్టీసీ రాకపోకలు బంద్

*కొత్తగూడ ఆగస్టు 12 ప్రభాతవార్త*



ఏజెన్సీలో సోమవారం అర్ధరాత్రి నుండి కుండ పోత వర్షం కురవడంతో గ్రామాల్లో పలుచోట్ల రాకపోకలు బంద్ అయ్యాయి. నర్సంపేట నుండి కొత్తగూడ కు ప్రధాన రహదారిలో గ్యాదవాగు, గుంజేడు వాగు, రాళ్లతోట్టే వాగు ఉధృతంగా ప్రవహించడంతో మంగళవారం ఆర్టీసీ రాకపోకలు బంద్ అయ్యాయి. ప్రవహిస్తున్న వాగుల వద్ద వెళ్లకుండా భారీ గేట్లను స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఏర్పాటు చేశారు. చేపల వేటకు వెళ్లకూడదని , గత కొద్ది రోజుల క్రితం చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎవరు చేపల వేటకు, వాగులో నుండి దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం

*గూడూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన బిట్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సీతానాగారం యంగ్ ఇండియా సేవా సమితి ప్రతినిధులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు మంగీలాల్, రమేష్, కృష్ణ, వెంకటేశ్వర్లు, చారి, మైదం రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్‌కు విఘతం కలిగిస్తే ఊరుకోము...

## ప్రెస్ క్లబ్ లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని ఫిర్యాదు...

## క్లబ్ నిధుల దుర్వినియోగం పై నమోదైన కేసును త్వరితగతిన విచారించాలని వినతి...

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని మంగళవారం సుబేదారి పి ఎస్ లో ప్రెస్ క్లబ్ బాధ్యులు, ఐజేయూ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తాము పదిరోజులుగా ఇన్సూరెన్స్ చేయిస్తున్నామని,ఇది చారిత్రాత్మకమని, ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ క్లబ్ చేయని పనిని తమ కమిటీ చేస్తున్నదని, ఈ విషయాన్ని అభినందించకపోగా తమ పై బురదలో జల్లే ప్రయత్నం చేస్తున్నారని, క్లబ్ గోడ కడుతుండగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.ఆగష్టు 15 న క్లబ్ సభ్యులకు చారిత్రక ప్రకటన చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో కొందరు కావాలని అపోహలు సృష్టించి సభ్యులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలోక్లబ్ నిధులను దుర్వినియోగం చేసి నట్లుగా అన్ని యూనియన్లు, క్లబ్ కార్యవర్గం ఉమ్మడిగా నిర్ధారించి, సభ్యత్వం తొలగించిబడి, సుబేదారి పీఎస్ లో కేసు నమోదై ఉన్న తుమ్మ శ్రీధర్ రెడ్డి ఈ మొత్తం గొడవకు కారణమవుతున్నారని తెలిపారు. అందరి ఏకగ్రీవ నిర్ణయాన్ని బేఖాతరు చేసిన ఆయన మళ్లీ కొత్త ముసుగేసుకుని వచ్చి పలువురిని ప్రేరేపిస్తున్నారని, కొన్ని గ్రూపుల్లో తప్పుడు మెస్సేజ్ లు పెడుతున్నారని, తమపై ఆరోపణలు చేస్తున్న ఆ వ్యక్తి కారణంగా క్లబ్ లో శాంతిభద్రతలకు విఘాతం కలగటంతో పాటుగా సభ్యులు ఆందోళన చెందుతున్నారని, ఈ క్రమంలో మరోసారి సుబేదారి పీఎస్‌లో పిటీషన్ ఇవ్వటం జరిగింద న్నారు. గతంలో దుర్వినియోగం జరిగినట్లుగా తేల్చిన డబ్బులు కట్టిస్తానని మధ్యవర్తిత్వం వహించిన సీనియర్ జర్నలిస్ బీఆర్ లెనిన్ గారు కట్టించటంలో విఫలమైనారు. ఆ తర్వాతే ఒత్తిడిలో భాగంగా పోలీసు కేసు, సభ్యత్వం తొలగింపు జరిగాయి. యూనియనిస్టుగా లెనిన్ గారిని గౌరవించి ఆయన మాట విని సభ్యులందరికీ న్యాయం జరుగుతుందని ఆశించాం. కానీ ఆయన ఆ బాధ్యతను నిర్వర్తించలేకపోయారు.అన్ని యూనియన్లతో కలసి జరిగిన పలు సమావేశాలలో వారితో పాటుగా



అందరూ ఏకగ్రీవంగా తీర్మానించిన విషయం కూడా సభ్యులకు విధితమే. ఇప్పుడు ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ప్రకటనలు ఇవ్వటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం.అందులో సభ్యులు కాని వారిని, జర్నలిస్టులు కానివారిని వెంటపెట్టుకుని వచ్చి హంగామా చేసే ప్రయత్నం చేశారని, క్లబ్ లోపల కార్యదర్శి పర్మిషన్ లేకుండా టెంట్ వేసే ప్రయత్నం చేశారని,అంతే కాకుండా తమపైనే పీఎస్సీలో తప్పుడు ఫిర్యాదు చేశారని, వీటన్నింటిపై సుబేదారి ఇన్స్ పెక్టర్ కు, హన్మకొండ ఏసీపీకి వివరించటం జరిగిందన్నారు. అక్రమాలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు హామీ ఇస్తున్నామని, ఎవరూ అపోహలను నమవద్దని కోరుతున్నామన్నారు. గతంలో వారిపై నమోదై ఉన్న కేసు ఎఫ్ఐఆర్ కాపీని సైతం ఫిర్యాదు కు జతపరచటం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఐజేయూ, ప్రెస్ క్లబ్ నాయకులు గడ్డం కేశవమూర్తి, తోట సుధాకర్, కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, కొండం రవీందర్ రెడ్డి, సిహెచ్ సోమ నర్సయ్య, వలిశెట్టి సుధాకర్, ఎండి నయీం తదితరులు ఉన్నారు.

### భారీ వర్ష సూచన నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరం అయితేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి

ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి

క్షేత్రస్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర పరిస్థితులు అయినందున సెలవులు రద్దు

అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో ,12 ఆగస్టు, ప్రభాత వార్త :** రానున్న 72 గంటలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.వర్ష సూచన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అతి భారీ వర్ష సూచనల నేపథ్యంలో ముందస్తుగానే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన సహాయక చర్యలు, అప్రమత్తతతో కూడిన సన్నద్ధతపై ఆయా శాఖల వారీగా దిశానిర్దేశం చేశారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి అంకిత్ కుమార్ ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లుభవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే



సమాచారం అందించాలన్నారు. ప్రజలు కూడా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు, ఆయా శాఖల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లకు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. రానున్న 72 గంటల పాటు అవసరం ఉంటేనే ఇళ్ళ నుండి బయటకు రావాలని సూచించారు. పరిస్థితులను బట్టి పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలకు సెలవులపై తగు నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో ఎస్.ఈ ను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశించారు. కాగా, భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భరోసా కల్పించారు. వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఖరీదక్కడ.. కబ్జా ఇక్కడ..?

కొన్న సర్వేనంబర్ అమ్మి పక్క సర్వే నంబర్ కబ్జా

**117సర్వేనంబర్ 120 సర్వేనంబర్ కు సంబంధం లేని పత్రాలు**

గొర్రెకుంట రెవెన్యూ విలేజ్ లో వింత కబ్జాలు

ఓ ప్రభుత్వం ఉద్యోగి మరో ఇద్దరు విశ్రాంత ఉద్యోగుల దౌర్జన్యం

**వరంగల్ క్రైం ఆగష్టు12 ప్రభాతవార్త :** భూకబ్జాలు చేయడంలో అధికారులు అల్లరి మూకలు ప్రజా ప్రతినిధులు ఎవరికి వారే పోటీ పడుతున్నారు. కొన్న స్థలాలను అమ్ముకుని ఖాళీగా ఉన్న స్థలాలపై కన్నేసి కబ్జాలకు పాల్పడుతున్నారు. డబ్బు దాహం తీరక ఖరీదు చేసిన సర్వేనంబర్ చూసుకోకుండానే సంబంధం లేని సర్వేనంబర్లను కబ్జాలు చేస్తున్నారు. అడ్డుకోడానికి ప్రయత్నించిన బాధితులను స్థానికేతర రౌడీలతో భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. వందకు డయల్ చేసినా సహాయం అందలేదని సంబంధిత బాధితులు ఆవేదన చెందుతున్నారు. మంగళవారం గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామంలో భూ కబ్జాదారులకు ప్లాట్ల బాధితులకు పెద్ద ఎత్తున యుద్ధ వాతావరణం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కోటి లింగాల ప్రాంతంలో డి.పి నంబర్ 24/93లో అప్పటి మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసి విక్రయించారు. కొందరు వ్యక్తులు ప్లాట్లు కొనుక్కొని రెవిన్యూ అధికారులను తప్పుదారి పట్టించి పహానీలోకి వచ్చారు. వచ్చిన సర్వేనంబర్ అమ్ముకుని మిగతా స్థలాలపై కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇన్ని సంవత్సరాలుగా రాని వ్యక్తులు ఇప్పుడు ఇతర జిల్లాల నుండి కొందరు అల్లరి మూకలను తీసుకుని వచ్చి దాడికి పాల్పడినట్లు తెలిపారు. వందకు సమాచారం ఇచ్చినా సకాలంలో సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశబ్దాల కాలం నుండి ప్రహరీ గోడలు, ఇండ్లు నిర్మించుకుని ఉంటున్నామని ఇప్పుడు వచ్చి తప్పుడు పత్రాలు చూపించి నిర్మాణాలు కూల గొట్టే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలనీ బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు.

# త్రివర్ణ కాంతుల్లో రామప్ప..

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయం త్రివర్ణ కాంతులతో వెలుగులీనింది. త్రివర్ణ పతాక రంగుల్లో విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా లో భాగంగా జాతీయ జెండా రంగులు ప్రతిబింబించేలా విద్యుత్తు దీపాలతో అలంకరించారు. కీర్తిని చాటేలా దేవాలయం త్రివర్ణ రంగుల విద్యుత్ కాంతులతో అద్భుతంగా కనిపిస్తుంది. కాకతీయుల కళలకు నిలువెత్తు నిదర్శనం రామప్ప దేవాలయం. ఈ ఆలయంలో రామలింగేశ్వరుడు కొలువై ఉన్నాడు. ఆలయ గోపురాన్ని నీటిపై తేలియాడే ఇటుకలతో నిర్మించారు. ఈ ఆలయానికి యునిస్కో గుర్తింపు లభించిన విషయం తెలిసిందే.. ఈ త్రివర్ణ పతాక రంగుల్లో విద్యుత్ కాంతులతో ఈ నెల 15 వరకు ఆలయం మెరవనుంది. ఈ వెలుగుల జిలుగులను తిలకించేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారు.



## పేదలకు కాలనీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కార్పొరేషన్

జలమయమైన పేదల కాలనీలను పరామర్శించిన సిపిఎం బృందం

ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ ప్రాంతంలోని రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో సోమవారం రాత్రి వర్షం కారణంగా పేదల ఇండ్లకు నీరు వచ్చి జలమయమైందని ఈ కాలనీ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ కార్పొరేషన్ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, నార్త్ ఏరియా కమిటీ సభ్యులు మంద మల్లేశం లు ఆరోపించారు మంగళవారం భగత్ సింగ్ నగర్ కాలనీలో జలమయమైన కాలనీవాసులను పరామర్శించిన సందర్భంగా మాట్లాడుతూ..... గత 20 సంవత్సరాలకు పైగా పేదల నివసిస్తున్న కాలనీలు అభివృద్ధి చేయకపోవడంతో వర్షం కారణంగా పలు కాలనీలు జలమయమయ్యాయని, పేదల కాలనీలో అభివృద్ధి చేయకుండా మున్సిపాలిటీ కార్పొరేషన్ సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ లో ప్రతి వర్షకాలం నీటి మునుగు తుంటే అధికారులు వచ్చి కంటి తుడుపు చర్యలు చేపడుతూ చేతులు దులుపుకుంటున్నారని వారు మండిపడ్డారు. వర్షం కారణంగా పేదల ఇండ్లలోకి నీళ్లు వచ్చి నిత్యవసర వస్తువులు ,టీవీలు



,కూలర్లు ఫ్రిడ్జీలు, పిల్లల చదువుకునే పుస్తకాలు, బట్టలు తడిసి ముద్దయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడం మూలంగానే ఈ దుస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. పేదల కాలనీలకు నీరు రాకుండా చూడాలని వారు కోరారు. ఈ కాలనీ ని మున్సిపాలిటీ కమిషనర్ సందర్శించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపని యెడల పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఒంటెల పాపయ్య, జనగం యమున, అలీ కలమ్మ, విరిగిరి విజయ, పాణిగంటి కమల, నామోజు లక్ష్మి , మియాపురం తిరుపతి, బూజగుండ్ల మమత. బండి శ్రీనివాస్, అయ్యా ర్యాకమ్ సుభాష్. సాగర్. పానుగంటి రమేష్. అశోక్ పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

పరకాల ఆగస్ట్ 12 (ప్రభాత వార్త)



ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎంపీ లు ప్రియాంక గాంధీ ఇండియా కూటమి ఎంపీలను ప్రధాని మోదీ సర్కారు ఢిల్లీలో అరెస్ట్ అక్రమమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీ పై వినతి పత్రం ఇస్తామని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అక్రమమని,అప్రజాస్వామ్యమని ఆయన అన్నారు.ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధ బాధ్యతను వదిలి, కేంద్ర ఒత్తిడికి తలొగ్గి నిశ్శబ్దంగా వ్యవహరించడం అనుమానాస్పదమని అన్నారు. ఎన్నికల సంఘం వెంటనే వివరణ ఇవ్వాలని, పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజల ఓటు హక్కు రక్షణలో నిష్పక్షపాతంగా ఉండాలని డిమాండ్ చేశారు.ఓట్ల దొంగతనానికి నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిచ్చారని గుర్తుచేశారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కల్యాణ్

పరకాల ఆగస్ట్ 12 (ప్రభాత వార్త)

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాల మైదానంలో వర్షం వస్తే కనీసం నడవలేని పరిస్థితి ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, కార్యదర్శి కోగేల సాయి తేజ, ప్రభుత్వ కళాశాల అధ్యక్షుడు ప్రభాస్,ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షుడు రోహిత్,సహాయ కార్యదర్శి అవినాష్. బన్నీ రాహుల్, విజయ్, సూర్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ

శాయంపేట, ఆగస్ట్ 12,(ప్రభాతవార్త



)ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని హనుమకొండ డి ఎం హెచ్ వో అప్పయ్య వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని ప్రగతి సింగారం సబ్ సెంటర్ ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విధి నిర్వహణలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలకువ్యాధి నిరోధక టీకాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. అనంతరం టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి కృష్ణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## వాహన తనిఖీలో పట్టుబడ్డ దొంగ

ధర్మసాగర్ ఆగస్టు 12 ( ప్రభాతవార్త)



:గతంలో పలు దొంగతనాలకు పాల్పడి జైలు జీవితం గడిపిన చరిత్ర గల ఘరానా దొంగను ధర్మసాగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్న సంఘటన మంగళవారం చోటుచ సుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల ఫ్లైఓవర్ క్రింద ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ ఎస్సై ఇ నరసింహారావు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై రాగా అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా పేరు మిరియాల భాస్కర్ వయసు 29 సంవత్సరాలు అని హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పలివెల్పుల గ్రామానికి చెందిన వాడినని గత నెల ఉనికి చర్ల గ్రామంలో మూసి ఉన్న ఇంటి తాళం పగలగొట్టి బంగారు ఆభరణాలు దొంగిలించానని చిల్పూరు కమలాపూర్ ఎలుకతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా దొంగతనాలు చేశానని ఒప్పుకున్నాడని తెలిపారు.అతని వద్ద నుండి సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు 20 తులాల వెండి వస్తువులు పల్సర్ ద్విచక్ర వాహనం మొబైల్ స్వాధీనపరచుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ వాహ తనిఖీల్లో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రభాతవార్త సుబేదారి:

భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

హసన్ పర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త

.హసన్ పర్తి మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసు సిబ్బంది సోమవారం రాత్రి పొద్దుపోయాక దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు స్థానిక సీఐ చేరాలు తెలిపాడు. పేకాట ఆడుతున్న కుక్కల రమేష్, గౌరిశెట్టి శ్రీనివాస్, కేదాసి రాకేష్, చంద్రకర్ రెడ్డి, పిట్టల అరవింద్, శీలం మహేందర్, పోలు ప్రవీణ్ కుమార్ ల నుండి 25వేల రూపాయలను, సెల్ ఫోన్ లను స్వాధీనపరచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## రచయిత్రి రజిత గారి మృతి పట్ల వరంగల్ ఎంపీ కావ్య సంతాపం

ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక అధ్యక్షురాలు, సాహిత్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన అనిశెట్టి రజిత హఠాన్మరణం పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రచయిత్రిగా మాత్రమే కాకుండా, సాంస్కృతిక ఉద్యమాల పట్ల అంకితభావం, సామాజిక సమస్యలపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తెలుగు సాహితీ లోకానికి విశేష సేవలందించిన రజిత మరణం సాహిత్య రంగానికి తీరని లోటని ఎంపీ పేర్కొన్నారు. రజిత గారు తన రచనల ద్వారా సమాజ సమస్యలను ఆవిష్కరించడంతో పాటు, స్త్రీ స్వాభిమానానికి, సమాన హక్కుల సాధనకు బలమైన స్వరం వినిపించారన్నారు. ఆమె ఆకస్మిక మరణం వరంగల్ సాహిత్య వర్గాలకే కాకుండా మొత్తం తెలుగు సాహిత్య కుటుంబానికీ పెద్ద నష్టం అని తెలిపారు. ఈ సందర్భంగా రజిత కుటుంబ సభ్యులకు ఎంపీ డా.కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ విగ్రహం తొలగింపు పై పోలీస్ లకు పిర్యాదు



ఆగస్టు 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హన్మకొండ జిల్లా లోని వరంగల్ ప్రెస్ క్లబ్ లోని అంబేద్కర్ విగ్రహం తొలగించడం పై టీయూడబ్ల్యూ జె 143 యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సుబేదారి పోలీస్ లకు పిర్యాదు చేశారు. ఈ విషయంలోప్రెస్ క్లబ్ ప్రహరీ గోడ తొలగించి అక్కడే వున్న అంబేద్కర్ విగ్రహం తీసి అదే స్థానం లో కొత్త విగ్రహం పెట్టనున్నట్లు ప్రెస్ క్లబ్ బాధ్యులు అంటున్నారు.

## గాంధీ సాహిత్యం పుస్తకాల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు12,ప్రభాతవార్త:

గాంధీ సాహిత్య పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రోజు లక్ష్మణాచార్యులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ వ్యక్తిత్వ విలువలు తగ్గిపోతున్న నేటి సమాజంలో మహాత్ముడు ప్రవచించి ఆచరించిన సిద్ధాంతాలను, ప్రబోధాలను సమాజంలో విస్తరింపజేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువత, విద్యార్థులను కేంద్రీకృతం చేసుకొని వారికి ఉచితంగా గాంధీ సాహిత్యం పంపిణీ చేసి కొంతమేరైనా గాంధీ ఆలోచన విధానంతో నడిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. గాంధీయం, గాంధీ సూక్తులు, అసమాన్యులు, గాంధీయ నిర్మాణ కార్యక్రమాలు, నాది కాని నా ఆస్తి, వరక-సాధకుడు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్, సర్దార్ వల్లభాయ్‌పటేల్, దుర్గాబాయి, సరోజినిదేవి, కస్తూరిబా, నాగేశ్వరరావు తదితరుల సాహిత్యాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ పుస్తకాలను ఆయా పాఠశాలల గ్రంథాలయాల్లో పెట్టి విద్యార్థిని విద్యార్థులకు అందివ్వాలని వారు కోరారు.నెంబర్లు 9440776821, 9959428745 నెంబర్లను సంప్రదించాలని కోరారు.